




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 29TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 298 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 29 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 298 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## హైదరాబాద్‌లో అఖిల భారత పోలీసు ఫుట్‌బాల్ పోటీలు



## వికసిత్ భారత్‌కు 2026
# పునాది సంవత్సరం

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ,జనవరి28,**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి న్యూఢిల్లీ,జనవరి28,(నిజం చెపుతాం)రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు.



### చుక్కలనంటుతున్న
## పసిడి, వెండి

- నిరాటంకంగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరల పెరుగుదల
- భౌగోళిక ఉద్రిక్తతల నేపథ్యంలో సురక్షిత పెట్టుబడుల వైపు ఇన్వెస్టర్ల మొగ్గు
- హైదరాబాద్‌లో రూ.1.65 లక్షలు దాటిన 24 క్యారెట్ల తులం బంగారం ధర

**జనవరి28**
బంగారం, వెండి ధరల పరుగు ఆగడం లేదు. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల కారణంగా పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో పసిడి, వెండికి డిమాండ్ పెరిగి ధరలు రికార్డు స్థాయికి దూసుకెళ్తున్నాయి.22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,000 పలికింది. వెండి ధర రూ.4,00,000 దిశగా పరుగెడుతోంది. హైదరాబాద్?లో కిలో వెండి రూ.3.75 లక్షలుగా ఉంది.ఎంసీఎక్స్?లో కిలో వెండి ధర రూ.26,821 పెరిగి రూ.3.83 లక్షలకు పలికి రికార్డు స్థాయికి చేరుకుంది.



### మహారాష్ట్ర డిప్యూటీ సీఎం
## అజిత్ పవార్ మృతి

- ప్రమాదంలో అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి చెందినట్లు డీజీసీఏ ధ్రువీకరణ
- ల్యాండింగ్ సమయంలో అదుపుతప్పి కూలిపోయిన విమానం
- సీఎం ఫడ్నవీస్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్న ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా
- స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా జరిగిన దుర్ఘటన

**జనవరి28,**
మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతి సమీపంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. విమానంలో ప్రయాణిస్తున్న ఐదుగురూ మరణించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారికంగా ధ్రువీకరించింది.

## మేడారంలో భక్తులకు ధరల షాక్

- ప్రారంభమైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర
- భక్తులను బెంబేలెత్తిస్తున్న ఆకాశాన్నంటిన ధరలు
- కోళ్లు, మేకల ధరలు రెట్టింపు.. గదుల అద్దెలు వేలల్లో
- చెట్టు కింద నీడకు కూడా అద్దె వసూలు చేస్తున్న వైనం
- ధరల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని భక్తుల విజ్ఞప్తి

**జనవరి28,**



తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. అయితే, వనదేవతలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ధరల మోత తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జాతర పరిసరాల్లో నిత్యావసరాల నుంచి బస చేసే గదుల వరకు అన్ని ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జాతరలో అమ్మవార్లకు మొక్కుగా బెల్లం(బంగారం)తో పాటు కోళ్లు, మేకలను సమర్పించడం ఆనవాయితీ. దీన్నే అదునుగా చేసుకున్న వ్యాపారులు ధరలను విపరీతంగా పెంచేశారు. సాధారణంగా కిలో రూ. 420 పలికే మేకపోతు లైవ్, మేడారంలో రూ. 900 నుంచి రూ. 1000 వరకు విక్రయిస్తున్నారు.

### జనసేన కాదు..
# కామసేన

- ఎమ్మెల్యే శ్రీధర్ వీడియోపై భగ్గుమన్న ఆర్కే రోజా
- జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వీడియో లీక్‌పై రోజా తీవ్ర ఆగ్రహం

**జనవరి28,**
జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కు సంబంధించిన రాసలీలల వీడియో వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది జనసేన కాదని, మహిళల జీవితాలతో ఆడుకుంటున్న 'కామసేన' అని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు.





## నిఫా ఎఫెక్ట్


- పశ్చిమ బెంగాల్‌లో నిఫా కేసులతో అప్రమత్తమైన ఆసియా దేశాలు

**న్యూఢిల్లీ,జనవరి28**
పశ్చిమ బెంగాల్‌లో నిఫా వైరస్ కేసులు వెలుగుచూడటంతో పలు ఆసియా దేశాలు అప్రమత్తమయ్యాయి. థాయ్‌లాండ్, నేపాల్, తైవాన్ వంటి దేశాలు తమ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కొవిడ్ తరహా ఆరోగ్య తనిఖీలను పునఃప్రారంభించాయి.

### చిన్నారులను సోషల్ మీడియాకు
# దూరంగా ఉంచాలి

- సింగపూర్, ఆస్ట్రేలియా, మలేసియా, ఫ్రాన్స్‌లోని విధానాలను అధ్యయనం చేయాలన్న లోకేశ్
- సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలన్న మంత్రి
- ఫేక్ న్యూస్, కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషపూరిత వ్యాఖ్యలు కట్టడి చేయాలన్న మంత్రి

**అమరావతి,జనవరి28,**
నిర్ణీత వయసుకు లోబడిన మైనర్లను సోషల్ మీడియాకు దూరంగా ఉంచే విషయమై విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. సోషల్ మీడియా జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడంపై సచివాలయంలో ఏర్పాటుచేసిన మంత్రుల బృందం సమావేశానికి మంత్రి లోకేశ్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చిన్నారులపై సోషల్ మీడియా నిషేధం విధించే అంశంపై




సింగపూర్, ఆస్ట్రేలియా, మలేషియా, ఫ్రాన్స్‌లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు గైడ్ లైన్స్‌ను పరిగణనలోకి తీసుకుని మార్గదర్శకాలు రూపొందించాలని అన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా ఓటర్ల తొలగింపు

### ఓటర్ల సంఖ్య భారీగా తగ్గే అవకాశాలు

భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన విషయం తెలిసిందే. మొదటి దశలో భాగంగా బిహార్‌లో ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్ల జాబితా సవరణ చేపట్టింది. ఆ తర్వాత రెండో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ జరిగింది. ఇప్పటికే ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత పాంత్రాల్లో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ విడుదల



# హైదరాబాద్‌లో అఖిల భారత పోలీసు ఫుట్‌బాల్ పోటీలు

**మార్చి 23 నుంచి ఏప్రిల్ 5 వరకు 125 మ్యాచ్‌లు**
**డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి.. ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష**

హైదరాబాద్, జనవరి 28: హైదరాబాద్‌లో ఈ ఏడాది మార్చి 23 నుంచి ఏప్రిల్ 5 వరకు 74వ బీఎన్ మల్లిక్ మెమోరియల్ ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీల నిర్వహణపై బుధవారం డీజీపీ కార్యాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ప్రతిభావంతులైన ఫుట్‌బాల్ క్రీడాకారులు ఉండేవారని, 1956లో మెల్బోర్న్ ఒలింపిక్స్‌లో సెమీఫైనల్ చేరిన భారత జట్టులో తెలంగాణకు చెందిన ఏడుగురు క్రీడాకారులున్నారని గుర్తు చేశారు. వీరిలో ఐదుగురు హైదరాబాద్ సిటీ పోలీసు విభాగానికి చెందినవారని చెప్పారు. జాతీయ స్థాయి పోలీసు ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించే అవకాశం తెలంగాణ పోలీసుశాఖకు దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పోటీలను విజయవంతం చేయడానికి అధికారులంతా చిత్తశుద్ధితో కృషిచేయాలని కోరారు. ఈ పోటీల్లో 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు, 11 కేంద్ర సాయుధ బలగాలు, ఆరు కేంద్ర పోలీసు సంస్థల నుంచి మొత్తం 53 పురుషుల, మహిళల జట్లు పోటీ పడుతున్నాయని వెల్లడించారు. సుమారు 1,060 మంది పురుషులు, 350 మంది మహిళా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని వివరించారు. 12 రోజులు పాటు జరిగే పోటీల్లో మొత్తం 125 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామని, గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం, అజీజ్‌నగర్‌లోని హెచ్ఎ?ఫసీ గ్రౌండ్, మొయినాబాద్‌లోని శ్రీనిధి ఫుట్‌బాల్ క్లబ్ మైదానాల్లో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ మెగా ఈవెంట్ నిర్వహణకు తాను చైర్మన్‌గా, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, పరిపాలన కమిటీలో అభిలాష బిస్త్, అనిల్‌కుమార్, సంజయ్ కుమార్ జైన్, వీసీ సజ్జనార్, అవినాశ్ మహంతి, గజరావు భూపాల్ లాంటి సీనియర్ అధికారులుంటారని డీజీపీ చెప్పారు. మార్చి 25 మధ్యాహ్నం పోటీలు అధికారికంగా ప్రారంభం అవుతాయని, ఏప్రిల్ 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ముగింపు వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. పోలీసు అకాడమీలో క్రీడాకారులకు వసతి కల్పిస్తున్నట్లు వెల్లడించారు

# మండల స్థాయి క్రీడ పోటీలు ప్రారంభం



**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జనవరి28/ అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని మాచాపూర్ ప్రాథమిక పాఠశాలలో బు ధవారం చీఫ్ మినిస్టర్ కప్ 2025 రెండవ ఎడిషన్ ను ఏఎంసి చైర్ పర్సన్ రజిత వెంకట్ రెడ్డి ఎంపీడీవో తాహీరా బేగంతో కలిసి ప్రారంభించారుఈకార్యక్రమంలో ఎం పీఓ ప్రకాష్ పాఠశాల ప్రధానోపాధ్యాయు డు మహేందర్ మాచపూర్ సర్పంచ్ శ్రీనివా స్ గౌడ్ మండల పిడి లాల్ సింగ్ ఉపాధ్యా యుడు నర్సింలు వివిధ గ్రామాల సర్పంచ్ లు గ్రామకార్యదర్శిలు పాల్గొన్నారు

# హైదారాబాద్‌లో భారీగా ఓటర్ల తొలగింపు

చేసింది ఎన్నికల సంఘం. దాని ప్రకారం ఒక్కో రాష్ట్రంలో భారీగా ఓటర్లను తొలగించింది. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 2.89 కోట్ల ఓటర్లను తొలగించింది. తర్వాతి దశలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా భారీ సంఖ్యలో ఓటర్లను తొలగిస్తారనే ప్రచారం జరుగుతోంది.

తెలంగాణలో(p+) ముఖ్యంగా హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల సంఖ్య భారీగా తగ్గే అవకాశాలు ఉన్నట్లు పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల జరిగిన 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తంగా 6.5 కోట్ల ఓట్లను తొలగించారని ఉదహరిస్తున్నారు. తెలంగాణలో కూడా ఇలాగే జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. గత మూడు సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్‌లో పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదు అయింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో 48.7, 2019లో 45.8, 20214లో 53.3 శాతం నమోదు అయింది. అయితే ఓటు వేయడానికి ఆసక్తి లేని కారణంగా తక్కువ పోలింగ్ శాతం నమోదైందనే వాదనలు ఉన్నప్పటికీ.. ఆబ్సెంట్, షిఫ్టెట్, డెడ్ లేదా డుప్లికేట్ ఓటర్లు కూడా ఉండే అకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు.

# గ్రామ పంచాయతీ ప్రహరీ గోడ పనులను ప్రారంభించిన సర్పంచ్ సతీష్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 28(అక్షరం న్యూస్)
ఓదెల గ్రామపంచాయతీ అభివృద్ధి పనులలో బాగంగా ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ కనక రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చే గ్రామ ప్రజల కోసం మరుగుదొడ్డి నిర్మాణం కూడా త్వరలో ప్రారంభం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రారెడ్డి,పంచాయతీ రాజ్ ఏఈ సచిన్ మరియు వార్డ్ సభ్యులు అప్పనితిరుపతి,గొర్ల శ్రీనివాస్,రాచర్ల అశోక్, కొంద్ర లక్ష్మణ్,దూలం సదానందం, చింతం తిరుపతి, ముద్దసాని
కిరణ్ మరియు గొపతిప్రవీణ్, బుద్దె రవీందర్ , చింతం కుమారస్వామి, పెండశీ ఓదెలు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు .

# ఆదరాబాదరాగా మున్సి"పోల్స్"

**అభ్యర్థులను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్న ఎన్నికల కమీషన్.**
**జాతర వేళ - ఎన్నికలు ఎలా...???**
**జెబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 28 / అక్షరం న్యూస్ – : తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేషన్ మున్సిపాలిటీ ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం నిర్వహించిన తీరు సరైనదిగా లేదని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జెబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కుంభమేళాగా చెప్పుకునే సమ్మక్క సారలమ్మ జాతరలో తెలంగాణ ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొంటుండగా కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి కనీసం సమయం ఇవ్వకుండానే ఉరుకులు పరుగులు పెట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల నిర్వహణ విషయంలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ దుందుడుకు స్వభావంతో వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఒక వైపు పండగ ఉత్సవాలు,మరోవైపు ఎన్నికలతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారని,ముఖ్యంగా కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో,డివిజన్ల విభజనపై సరైన స్పష్టత లేకపోవడం వల్ల పోటీ చేసే అభ్యర్థులలో,ఓటర్లలో గందరగోళం నెలకొందని అన్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లంతా
కార్పొరేషన్ అవుతుందా? లేక మున్సిపాలిటీగానే కొనసాగుతుందా? అనే సందిగ్ధంలో ఉండగానే నోటిఫికేషన్ రావడం విమర్శలకు తావిస్తోందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలనుకున్నప్పుడు ప్రజలు ఆలోచించుకునే విధంగా అభ్యర్థులు పోటీ చేసే విధంగా కొంత సమయం ఇవ్వాలని అన్నారు.ఈ విషయంలో ఎన్నికల కమీషన్ ఒక్కసారి పునరాలోచన చేయాల్సిన



అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధులు,అభ్యర్థులకు తగిన సమయం ఇవ్వకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల నిర్వహణలో పారదర్శకతతో పాటు,స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని సమయోచిత నిర్ణయాలు తీసుకోవాలని ఎన్నికల కమీషనర్ ను కోరారు.

# మొదటి రోజు 10 నామినేషన్లు....



**బెల్లంపల్లి/, జనవరి 28(అక్షరం న్యూస్)**
బెల్లంపల్లి మున్సిపాలిటీలో రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియలో భాగంగా పలు వార్డుల నుంచి అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కమిషనర్ జై సంపత్ వివరాల ప్రకారం, వార్డు నంబర్–1 నుంచి (బీఆర్ఎస్–1), వార్డు నంబర్––3 నుంచి (ఐఎస్సీ–1), వార్డు నంబర్–5 నుంచి (ఐఎన్సీ––1, ఇండిపెండెంట్–1), వార్డు నంబర్–17 నుంచి (ఐఎన్సీ––1, బీఆర్ఎస్–1), వార్డు నంబర్–18 నుంచి (బీఆర్ఎస్––1), వార్డు నంబర్–20 నుంచి (బీఆర్ఎస్–1), వార్డు నంబర్––33 నుంచి (ఐఎన్సీ–1) మొత్తం 10 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. పార్టీల వారీగా చూస్తే బీఆర్ఎస్ నుంచి 5, ఐఎన్సీ నుంచి 4, స్వతంత్ర అభ్యర్థులుగా 1 నామినేషన్ నమోదు అయ్యాయి.ఈ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రశాంతంగా కొనసాగుతోందని కమిషనర్ జై సంపత్ తెలిపారు.

# వైభవంగా సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం: గద్దెపై కొలువుదీరిన సారలమ్మ

**?సింగరేణి ఆధ్వర్యంలో కోలాహలంగా వేడుకలు.. తరలివచ్చిన భక్తులు**

మంచిర్యాల జిల్లా /మందమర్రి,రామకృష్ణాపూర్ /జనవరి 28 /అక్షరం న్యూస్ –
మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఆర్కే వన్ ఏ పాలవాగు సమీపంలో గల శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సింగరేణి ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. జాతర తొలిరోజున సారలమ్మను కోయ పూజారుల సమక్షంలో, డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠించారు.ముందుగా సారలమ్మను ఆర్కే వన్ ఏ పోచమ్మ తల్లి గుడికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి మేళతాళాలు, గుస్సాడి నృత్యాలు, మరియు పోతురాజుల విన్యాసాల మధ్య టపాసులు పేలుస్తూ అత్యంత కోలాహలంగా జాతర ప్రాంగణానికి తీసుకువచ్చారు. ఈ వేడుకలో మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ దంపతులు, సింగరేణి అధికారులు, ఏఐటీయూసీ నాయకులు అక్బర్ అలీ, సలేంద్ర సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, వివిధ పార్టీల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

?ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, సింగరేణి సెక్యూరిటీ (ాచీూజ), రెస్క్యూ టీం మరియు ఎన్ఎస్ఎస్ (చీూా) సభ్యులు భారీ బందోబస్తు నిర్వహించారు.



# సీఎం క్రీడా కప్ కు అన్ని ఏర్పాట్లు చేయండి తహసిల్దార్ దిరాజ్ రాజ్ కుమార్

**ఓదెల/ పెద్దపల్లి జనవరి 28(అక్షరం న్యూస్)**
కనపర్తి ప్రభుత్వ పాఠశాలలో జరిగే సీఎం క్రీడా కప్ కు అన్ని ఏర్పాటు చేసి క్రీడాకారులను అత్యధికంగా పాల్గొన్న విధంగా చర్యలు తీసుకోవాలని బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎంఈఓ వై రమేష్ ఎంపీడీవో అనిల్ రెడ్డి తో పాటు క్రీడా పిటి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సీఎం క్రీడా కప్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అత్యధికంగా క్రీడాకారులను పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించాడు క్రీడాకారులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు



# సిపిఐలోకి వలసల జోరు.

**కూనంనేని సమక్షంలో 50 కుటుంబాల చేరిక.**
**ఎర్రజెండా నీడకు 34వ డివిజన్ కరకవాగు వాసులు.**
**భట్టు విజయను భారీ మెజారిటీతో గెలిపించాలి.**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని .**

భద్రాద్రి కొత్తగూడెం /
కొత్తగూడెం / జనవరి 28 / అక్షరం న్యూస్ – : కార్పొరేషన్ ఎన్నికల నగారా మోగడంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు 34వ డివిజన్‌కు చెందిన సుమారు 50 కుటుంబాల వారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే కూనంనేని ఎర్ర కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఐ నాయకులు జక్కా వెంకటేశ్వర్లు, బోడ భీమా నాయక్ సమన్వయంతో ఈ భారీ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 34వ డివిజన్ నుండి సిపిఐ అభ్యర్థిగా బరిలో ఉన్న భట్టు విజయను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఎర్రజెండానే మనందరికీ అండగా ఉంటుందని నూతనంగా పార్టీలో చేరిన వారికి దిశానిర్దేశం చేశారు. పార్టీలో చేరిన వారిలో భట్టు విజయ, భట్టు హరి, అజమీర భీమా, సీతారాం, వీరన్న, మధు, కృష్ణ, ఫజిల్, సక్రి, నీల తదితరులు ఉన్నారు.



# గనులు మూసివేసిన ప్రాంతాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**– సామాజిక అభివృద్ధికి మంచిర్యాల జిల్లాకు రూ. 115 కోట్లు కేటాయింపు**
**– గనుల ప్రభావిత ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక పార్కులు**

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /జనవరి 28 /అక్షరం న్యూస్ –

బొగ్గు గనులు మూసివేసిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సింగరేణి ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గనుల మూసివేత అనంతర చర్యల్లో భాగంగా సామాజిక అభివృద్ధికి పెద్దపీట వేయాలన్నారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాలు, క్రీడా ప్రాంగణాలు, పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చేయాలని, మైనింగ్ పట్ల ప్రజల్లో ఉన్న ప్రతికూల భావనను తొలగించేలా పర్యావరణ హితమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ అభివృద్ధి ప్రక్రియను ఫోటోలు, వీడియోల ద్వారా సోషల్ మీడియాలో నిరంతరం అప్‌లోడ్ చేస్తూ ప్రజలకు తెలియజేయాలని మంత్రి పేర్కొన్నారు.

ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో గనులు మూసివేసిన పరిసర ప్రాంతాల సామాజిక అభివృద్ధి కోసం కేంద్రం 115 కోట్ల రూపాయలను కేటాయించిందని వెల్లడించారు. ఈ నిధులతో ప్రభావిత ప్రాంతాల్లో అత్యాధునిక హాస్పిటల్స్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు (నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు), ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి, మైనింగ్ ప్రాంతాల ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రణాళికాబద్ధంగా




ముందుకు వెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, గనుల శాఖ ఏడీ జగన్ మోహన్, శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జి జీఎం వెంకటేశ్వర్లు, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, సింగరేణి పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ హనుమాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భూ సమస్యల పరిష్కారమే 'భూభారతి' లక్ష్యం: మంత్రి వివేక్ వెంకటస్వామి

**– పటాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి భూమి పూజ**
**– ధరణి అక్రమాలకు చెక్ పెట్టి పారదర్శక సేవలు అందిస్తాం: మంత్రి పొంగులేటి**





**హైదరాబాద్ /పటాన్‌చెరువు /జనవరి 28 /అక్షరం న్యూస్ –**

రాష్ట్రంలో భూ పరిపాలనను సంస్కరించి, సామాన్య ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి మరియు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పటాన్‌చెరువు మండలం ఖర్ధనూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు వారు భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు.

?భూ తగాదాలు లేకుంటేనే అభివృద్ధి:
ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, పటాన్‌చెరువు పారిశ్రామిక ప్రాంతంతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో ఇక్కడ తన కంపెనీ ఉండేదని, అప్పట్లో భూ సమస్యలు మరియు ల్యాండ్ కేసుల కారణంగా కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి తగాదాలు లేనప్పుడే రాష్ట్రం మరియు దేశం వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

?ధరణి అక్రమాలపై ధ్వజం:
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల అనేక అక్రమాలు జరిగాయని మంత్రి విమర్శించారు. ఎక్స్‌ట్రా రిజిస్ట్రేషన్లు, భూ దందాలు పెరిగి సామాన్యులు ఇబ్బందులు పడ్డారని దుయ్యబట్టారు.భూమి కొనుగోలు, అమ్మకాలు చేసే వారు రిజిస్ట్రేషన్ కార్యాలయాల



తీసుకువచ్చామని తెలిపారు. దీని ద్వారా భూములకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం: ముద్దాయికి జీవిత ఖైదు

**-- బెల్లంపల్లి 1-టౌన్ పోలీసుల పకడ్బందీ విచారణ**
**-- బాధితురాలికి రూ. 3 లక్షల పరిహారం ప్రకటించిన కోర్టు**

**మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /జనవరి 28 /అక్షరం న్యూస్**

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నేరస్తుడికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ మంచిర్యాల ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టు తీర్పు వెలువరించింది. అదనంగా బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం చెల్లించాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ)ను కోర్టు ఆదేశించింది. బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో హనుమాన్ బస్తి, బెల్లంపల్లికి చెందిన షేక్ అన్వర్ (26), తండ్రి అంకుష్, ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.పిర్యాదిదారు బెల్లంపల్లి స్టేషన్ రోడ్ కాలనీకి చెందినవారు. బాధితురాలు సెయింట్ ఆంటోనీ స్కూల్‌లో చదువుతూ గత సంవత్సరం 9వ తరగతి పరీక్షలు రాసింది. ఆమె తండ్రి సింగరేణిలో ఎంవీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, రెండు సంవత్సరాల క్రితం కొత్తగూడెంకు బదిలీ కావడంతో అక్కడ ఉద్యోగం చేస్తున్నారు. బాధితురాలు తల్లి, తమ్ముడు, చెల్లితో కలిసి బెల్లంపల్లిలో నివసిస్తోంది. గతంలో వారి ఇంట్లో పనిచేసిన గౌసియా అనే మహిళ పరిచయంతో నిందితుడు కుటుంబానికి సన్నిహితంగా మెలిగేవాడు. గౌసియాకు వివాహం అయిన తర్వాత కూడా నిందితుడు ఇంటికి రావడం కొనసాగించాడు.2016 నవంబర్ 26న రాత్రి ఇంట్లోనే ఉన్న నిందితుడు అర్ధరాత్రి సమయంలో బాధితురాలిని బెదిరించి, ఆమె తల్లితో సంబంధం ఉన్నట్లు చూపించిన నగ్న ఫోటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తూ బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం బయటపెడితే పరువు నష్టం చేస్తానని, తమ్ముడిని హతమారుస్తానని బెదిరించాడు. 2017 మార్చిలో మరోసారి ఇదే విధంగా ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితుడి వేధింపులు భరించలేక బాధితురాలు తల్లిదండ్రులకు విషయం వెల్లడించడంతో పోలీసులకు ఫిర్యాదు అందింది.అప్పటి ఎస్ఐ టి. గంగరాజు గౌడ్ కేసు నమోదు చేసి, దర్యాప్తును ఏసీపీ సి. సతీష్, అనంతరం ఏసీపీ వి. బాలుజాదవ్‌కు అప్పగించారు. దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, విచారణ అనంతరం నేరం రుజువుకావడంతో గౌరవ న్యాయమూర్తి శ్రీ లాల్సింగ్ శ్రీనివాస నాయక్ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ డా. ఏ. రాంభావో 22 మంది సాక్షులను ప్రవేశపెట్టి బలమైన వాదనలు వినిపించడంతో నేరం రుజువులో కీలక పాత్ర పోషించారు.
డీసీపీ ఏగ్గడి భాస్కర్, ఏసీపీ ఏ. రవికుమార్ (బెల్లంపల్లి) పర్యవేక్షణలో కేసును సమర్థవంతంగా నడిపిన సీఐ కె. శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది, లైజన్ ఆఫీసర్, హెచ్‌సీలు తదితరులను రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్) అభినందించారు.

## ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రికి కేంద్ర బృందం

**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జనవరి 28/ అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిని బుధవారం నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వ ర్యంలో కేంద్ర బృందంసభ్యులు సందర్శిం చారుఈ సందర్భంగా డాక్టర్ పర్వీన్ సుల్తా నా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం పరిశీ లకురాలు (ఢిల్లీ)డాక్టర్ మౌనిక జిల్లా ఎపిడి మాలజిస్ట్ డాక్టర్ పద్మజ జిల్లాప్రోగ్రామ్ ఆఫీ సర్ గౌస్ మొహియుద్దీన్ జిల్లా హెల్త్ సూప ర్వైజర్ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు ఆసుపత్రిలో రో గులకు అందుతున్న వైద్య సేవలపైఆరా తీ శారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ర వీంద్ర మోహన్ నుఅడిగివివరాలు తెలుసు కున్నారు రోగులకు అందుతున్న వైద్య సేవ లపై సంతృప్తిని వ్యక్తం చేస్తూవైద్యులను అ భినందించారుఅనంతరంనేషనల్ హెల్త్ మి షన్ గురించి వివరించారు ఈ కార్యక్రమం లో డాక్టర్ రవీంద్ర మోహన్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ నర్సింగ్ చౌహన్ డాక్టర్ దిలిష్ హెడ్ సిస్టర్స్ సుహాసిని రేఖ రాణి విజూలత సిస్ట ర్ రేణుక ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు





## వైరా ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సారంగపాణి...







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరం న్యూస్)**
వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.రాష్ట్రంలో పలువురు డీఎస్పీల బదిలీల్లోభాగంగా వైరా ఏసీపీగా ఎస్. సారంగపాణిని నియమిస్తూ ఇటీవల డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో బుధవారం రిపోర్ట్ చేశారు. అదేవిధంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసిపి సారంగపాణి ని మర్యాదపూర్వకంగా సీఐ వెంకటప్రసాద్ ఎస్సై పుష్పాల రామారావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## యూనియన్ అధ్యక్షుడికి ఘన సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 28(అక్షరం న్యూస్)**
ఓదెల మండలం పోత్కపల్లి మారుతీ ఆటో యూనియన్ ఎన్నికల్లో ఇటీవల ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన జీలకుంట గ్రామానికి చెందిన సొల్లు రంజిత్‌ను జీలకుంట అంబెడ్కర్ సర్కిల్ వద్ద శాలువాతో ఘనంగా సన్మానించిన గ్రామస్తులు ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఆటో కార్మికులు పాల్గొని రంజిత్‌ను అభినందించారు. యూనియన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రంజిత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ, ఆటో కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముంజాల శ్రీధర్, మాచర్ల మధుకర్, పూదరి సుమలత, మధు, గొట్టే రాజేందర్, బంగారి రాజమనోహర్, ఎల్కపల్లి శేఖర్, బొంగోని శ్రవణ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. రంజిత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ఆటో కార్మికులకు కృతజ్ఞతలు తెలుపుతూ, యూనియన్ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

## నేత్రదాత కుటుంబానికి జ్ఞాపిక అందజేత



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 28(అక్షరం న్యూస్)**
ఓదెల గ్రామానికి చెందిననేత్రదాత రామడుగు భూమక్క
సంస్మరణ సభను నిర్వహించిన కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని నేత్రదానం చేసిన భూమక్క కుటుంబానికి జ్ఞాపికను అందించారుకార్యక్రమంలో సదా ఆశ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి. భీష్మాచారి. మెరుగు సారంగం డాక్టర్ శంకర్ జీడి నవీన్ మడిదొడ్డి వీరయ్య పద్మ రాకేష్ కిరణ్ రామడుగు స్వరూప స మ్మయ్య గోలి చంద్రమౌళి పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించారు

## మేడారంలో జాఫర్ గూడెం వాసి మృతి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జనవరి 28:**
మేడారంలో జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం జాఫర్ గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ఈ నెల 26న సోమవారం కుటుంబ సభ్యులతో కారులో వెళ్లిన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం జాఫరగూడెం గ్రామానికి చెందిన సిద్దగోని శంకర్ గౌడ్ (52) మల మూత్ర విసర్జన కోసం బయటకు వెళ్లి ఆకస్మాత్తుగా రోడ్డుపై పడిపోయాడు. పడిపోయిన శంకర్ గౌడ్ ను మేడారంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంకు తరలించగా అప్పటికే అతడు చనిపోయాడని వైద్యులు తెలుపడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతునికి భార్య శోభ, ఇద్దరు కుమారులు శివకుమార్. బాలకృష్ణ ఉన్నారు



# వర్ధన్నపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి..

- **ఎమ్మెల్యే నాగరాజు డిసిసి అధ్యక్షుడు ఆయూబ్ ల పిలుపు**
- **12 వార్డుల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహం**

వర్ధన్నపేట/వరంగల్/జనవరి 28, (అక్షరం న్యూస్):

వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించి మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయూబ్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారితో వరంగల్ డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ గారు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త ఈగ దామోదర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత పదేళ్లలో పాలకులు చేయని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రథసారథి మహేష్ కుమార్ గౌడ్ ల ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, డిసిసి అధ్యక్షుడు ఆయూబ్ దామోదర్?కు పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఆయూబ్ మాట్లాడుతూ, సీటు ఎవరికిచ్చినా అందరూ ఐక్యతతో పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి శేఖర్ రావు, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, సీనియర్ నాయకుడు చిటూరి అశోక్, యూత్ అధ్యక్షుడు భాను ప్రసాద్, కార్పొరేటర్లు సారయ్య, అనిల్, చిట్టి, అరుణ విక్టర్?తో పాటు వర్ధన్నపేట కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రజల ఆశీస్సులతో 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ

- **కాంగ్రెస్ కి ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టండి**
- **మొదటి నామినేషన్ వేసిన తోట ఫణీంద్ర భూపతి**




పెద్దపల్లి టౌన్ జనవరి 28 అక్షరం న్యూస్

ప్రజా సేవకై ప్రజల ఆశీస్సులతో పెద్దపల్లి పట్టణం 17వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్నానని తెలిపారు తోట ఫణీంద్ర భూపతి భారీ మెజార్టీతో గెలిపించి, అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. బుధవారం రోజున పెద్దపల్లి మున్సిపల్ 17 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మొదటి నామినేషన్ వేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి తోట ఫణీంద్ర భూపతి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో 17 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. చందపల్లి పెద్దమ్మనగర్ ప్రజలందరూ అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు భారీ మెజార్టీతో అక్క చెల్లెలు, అన్నదమ్ములందరూ గెలిపించాలని కోరారు అభివృద్ధిలో ఏమాత్రం వెనక్కి తగ్గనని ప్రజల వాడినని ప్రజాసేవకై రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు మున్సిపల్ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు, తాజా మాజీ కౌన్సిలర్ నూగిళ్ల మల్లయ్య సహకారంతో, తాను మున్సిపల్ కౌన్సిలర్ గా విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. 17వ వార్డు ప్రజలు తనను కౌన్సిలర్ గా గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో చందపల్లి మాజీ సర్పంచ్ తోట శంకర్, మాజీ ఎంపీటీసీ గంగుల వెంకటేశం, దేవాలయ చైర్మన్ తోట లక్ష్మణ్, సంపత్, రాకేష్ వార్డు ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- **ఈ నెల 30 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరణ**
- **కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండి శ్రీనివాస్**

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 28 అక్షరం న్యూస్;

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం కరీంనగర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ అందించే ఉచిత శిక్షణను, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ బండి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణా ప్రభుత్వం, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న తెలంగాణా స్టేట్ స్టడీ సర్కిల్ కరీంనగర్ బ్రాంచ్ లో స్టేట్ మరియు సెంట్రల్ సర్వీసు ఉద్యోగాల తో పాటు బ్యాంకింగ్, రైల్వే, స్టాఫ్ సెలక్షన్ ఉద్యోగాలకు ఐదు నెలల ఫౌండేషన్ కోర్స్(2025-26) అందిస్తున్నామన్నారు. 100 మందికి ఉచిత బోజన వసతి సౌకర్యాలతో ఉచిత శిక్షణ అందిస్తామని తెలిపారు. గతంలో 928 మందికి శి క ్ ణ



అందించగా, అందులో 308 మందికి వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. కావున ఇట్టి ఉచిత శిక్షణను అర్హులైన నిరుద్యోగ పట్టభద్రులు దరఖాస్తు చేసుకోగలరు. 3 లక్షలలోపు వార్షిక ఆదాయం కలిగిన పెద్దపల్లి జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థులు వారి దరఖాస్తులను ఆన్లైన్ లో http://tsstudycircle.co.in/ (ఎస్సీ స్టడీ సర్కిల్ ) వెబ్ సైట్ ద్వార తేది 30.1.2026 లోగా చేరే విధంగా అప్లై చేసుకొవాలన్నారు. దీనికి ఎలాంటి పరీక్ష ఫీజు చెల్లించాల్సిన అవసరం లేని, అప్లై చేసుకునేటపుడు ఎస్.ఎస్.సి., డిగ్రీ ప్రొవిసొనాల్, మార్కుల మేమో, కులం, ఆదాయం సర్టిఫికెట్ లతో పాటు ఆధార్ కార్డు లను తమవెంట ఉంచుకోవలన్నారు. వచ్చిన మొత్తం అప్లికేషన్ల నుండి పిబ్రవరి 8 వ తేదీ నాడు కరీంనగర్ లో జరిగే ప్రవేశ పరిక్ష ద్వారా 100 మందిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మొత్తం అభ్యర్థులలో రిజర్వేషన్ ఆధారంగా ఎస్సీలకు 75 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 15 శాతం సీట్లు కేటాయిస్తారు. మరియు మొత్తంలో మహిళలకు 33 శాతం, దివ్యాంగులకు 5శాతం సీట్లు కేటాయిస్తామన్నారు. ఇతర వివరాలకు 9885218053 నందు సంప్రదించవచ్చని తెలిపారు.

# నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, జనవరి- 28 అక్షరం న్యూస్;

నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వచ్చిందని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి, మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్లు స్వీకరిస్తున్నామని, రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 124 వార్డుల పరిధిలో 62 రిటర్నింగ్ అధికారులు, 62 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలక్షన్ అబ్జర్వర్లు పద్మజ రాణి, సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ్ లెప్రసి అవేర్నెస్ క్యాంపెయిన్

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 28 అక్షరం న్యూస్;

జిల్లాలో కుష్ఠ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ్ లెప్రసి అవేర్నెస్ క్యాంపెయిన్ (ూూాజఖ) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సూపర్వైజర్?లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలు, గ్రామపంచాయితీ సమావేశాలు తదితర వేదికల ద్వారా కుష్ఠ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్?ఎంలు, వైద్య సిబ్బంది, డీపీఎంఓలు సమన్వయంతో పనిచేయాలన్నారు. క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జీరో టిబి గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాల్లో స్క్రీనింగ్ పరీక్షలు కొనసాగించాలని, మిగిలిన గ్రామాలను కూడా జీరో టిబి గ్రామాలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. టిబి రోగులకు పోషణ కోసం నెలకు రూ.1000 చొప్పున ఆరు నెలల పాటు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. టిబి సంబంధిత పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని, అంతర ఇంజెక్షన్లు వంటి తాత్కాలిక గర్భనిరోధక పద్ధతుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నాలుగో విడత ఎన్?సీడీ స్క్రీనింగ్?ను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలని, రక్తపోటు, మధుమేహం ఉన్న రోగులకు మందులు నిరంతరంగా అందేలా చూడాలని అన్నారు. క్యాన్సర్ కేసులకు సంబంధించి ఫాలో-అప్ సేవలు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండంలో అందుబాటులో ఉన్నాయని, ఈ సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి బుధవారం, శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పీహెచ్?ఎన్?లు, సూపర్వైజర్?లు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తాం..!

- **యూనియన్ నాయకులతో చర్చించిన..**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్**



శేరిలింగంపల్లి ప్రతినిధి

నల్లగండ్ల డివిజన్ ఆటో యూనియన్ సభ్యులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేందర్ వారితో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సమస్యలు, ఉపాధి భద్రత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెర్పిటి జైపాల్ కు వివరించారు. ఈ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎంబీసీ చైర్మన్ జెర్పిటి జైపాల్ హామీ ఇచ్చారు. ఆటో యూనియన్ సభ్యులకు ఎప్పటికీ అండగా నిలుస్తామని, వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పల్లపు సురేందర్, జెర్పిటి జైపాల్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు పలువురు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-28(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మదాసు అనిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు రు. 70,000 వేల రూపాయల విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ అనిల్ మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్? ఫండ్? నిధులు అందిస్తున్నారన్నారు. చెక్కుల మంజురు కోసం సహాకరించినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లకు లబ్ధిదారులు. కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి ,ఉప సర్పంచ్ తాడేపు కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి,డికొండ దశరథం, డాకూరి మహేందర్,చంద్ర రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు



# పర్యావరణ సంరక్షణకు శాస్త్రీయంగా మైనింగ్ మూసివేత

- కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి
- మైనింగ్ క్లోజర్ ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో 25 శాతం స్థానిక అభివృద్ధికి కేటాయింపు
- మైనింగ్ ప్రభావిత గ్రామాలలో డి.ఎం.ఎఫ్.టి నిధులతో ఉచితంగా సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు
- మైనింగ్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన కేంద్ర మంత్రి




పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 28 అక్షరం న్యూస్;

పర్యావరణ సంరక్షణ కోసం ఖనిజాల మైనింగ్ ముగిసిన తర్వాత మైనింగ్ మూసివేత కార్యక్రమం శాస్త్రీయంగా జరగాలని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మైనింగ్ శాఖ పై జిల్లా కలెక్టర్ లతో కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా లికేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూలి మైనింగ్ శాఖ పని తీరు పట్ల ప్రజలకు సాధారణంగా పర్యావరణాన్ని, అడవులను నాశనం చేస్తున్నారనే చెడు అభిప్రాయం ఉంటుందని, దానిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం మైనింగ్ క్లోజర్ శాస్త్రీయంగా చేసి మైనింగ్ పూర్వ పరిస్థితుల పున:రుద్ధరణకు కృషి చేయాలని అన్నారు. మైనింగ్ క్లోజర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. మైనింగ్ క్లోజర్ కు ముందు తరువాత తేడా స్పష్టంగా తెలిసేలా ఫోటోగ్రాఫీ రికార్డు పెట్టుకోవాలని, మైనింగ్ కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఆ ప్రాంతం మళ్ళీ పూర్వ దశకు చేరుకునేలా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు.మైనింగ్ క్లోజర్ చేసిన ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించేందుకు గల అవకాశాలు పరిశీలించాలని , అక్కడ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పారిశ్రామిక వార్డు, వాణిజ్య కాంప్లెక్స్, గ్రీన్ ఫీల్డ్ ఎనర్జీ, టూరిజం వంటి వివిధ రంగాలలో సంస్థలు ఏర్పాటుకు గల అవకాశాలు సైతం పరిశీలించాలని అన్నారు. డి ఎం ఎఫ్ టి నిధులను మైనింగ్ క్లోజర్ కార్యక్రమం కోసం వినియోగించాలని అన్నారు. డిఎంఎఫ్టి నిధులు మైనింగ్ ద్వారా ప్రభావితమైన ప్రాంతాలలో కనెక్టివిటీ పెంపుదల, స్థానిక ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాల కల్పన వంటి పనులకు వినియోగించాలని అన్నారు. ఛత్తీస్గఢ్ లోధి ఒక జిల్లాలో 3480 కోట్ల వరకు డి.ఎం.ఎఫ్.టి నిధులు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. మైనింగ్ క్లోజర్ శాస్త్రీయంగా చేసేందుకు చేస్తున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాలు మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని అన్నారు.మైనింగ్ ద్వారా ప్రభావితమైన గ్రామాలలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన క్రింద ప్రజల ఇండ్ల పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలని, లబ్ధిదారుల వాటా క్రింద డి.ఎం.ఎఫ్.టి నిధులు వినియోగించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి మైనింగ్ ప్రభావిత గ్రామాలలో ప్రజలకు ఉచిత విద్యుత్తు సోలార్ ప్యానల్స్ ద్వారా అందేలా చర్యలు చేపట్టాలని కేంద్ర మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మైనింగ్ శాఖ పరిధిలో ఇకనుంచి నూతన మైనింగ్ ప్రణాళికలు తయారు చేసే సమయం లోనే మైనింగ్ క్లోజర్, పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మైనింగ్ ప్రాంతాలలో స్థానిక అవసరాల బట్టి ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు 25% నిధులు ఉపయోగ పడాలని అన్నారు. దేశంలో 147 మైన్స్ ను మూసి వేసినట్లు గుర్తించామని, వీటిలో గత సంవత్సరం 24 మైన్స్ ను శాస్త్రీయ బద్ధంగా మూసి వేసామని రాబోయే మూడు సంవత్సరాలలో మిగిలిన మైన్స్ శాస్త్రీయంగా మూసి వేసేందుకు చర్యలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో మైన్స్ మూసి వేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బంధనకల్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -28(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల పరిధిలోని బంధనకల్ గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంను గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ ప్రారంభించారు.మండల పశు వైద్య అధికారి నిఖిల ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ, సీజనల్ వ్యాధుల పరీక్షలు చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ పాడి రైతులు లేగ దూడలకు క్రమం





తప్పకుండా నట్టల నివారణ మందు తాపించుకోవాలని సూచించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడు తు పశువుల ఆరోగ్యం కాపాడడం రైతులకు వైద్య ఖర్చుల భారం తగ్గించడం ఉత్పాదకతను పెంచడమే ఉచిత పశు ఆరోగ్య శిబిరాల ముఖ్యమని సర్పంచ్ నరేష్ అన్నారు పాడిరంగంలో అభివృద్ధి సాధించాలంటే పశువులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య సిబ్బంది విజయ్, గోపాల మిత్ర సూపర్ వైజర్ రాములు,గోపాల మిత్రలు భాస్కర్, శ్రీకాంత్,సంతోష్ రైతులు పాల్గొన్నారు.

## గోదావరి నది సమ్మక్క సారాలమ్మకు

# సారే చీర పెట్టిన సింగరేణి సేవ సమితి సభ్యులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరి నది పరివాహక ప్రాంతం కోల్ బెల్ట్ వంతెన వద్ద జరుగుచున్న శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలా జాతర నందు అమ్మవార్లను ఆర్జి-1 ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ సింగరేణి సేవా సమితి సభ్యులందరిని తీసుకొని అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సేవా సభ్యులందరితో కలిసి అమ్మవార్లకు చీర, సారే, గాజులు






సమర్పించి కొబ్బరికాయలు కొట్టి అమ్మవార్లను దర్శించుకొని ముడుపులు చెల్లించడము జరిగింది.ఈ సందర్భంగా అనిత లలిత్ కుమార్ మాట్లడుతూ స్థానిక రామగుండం శాసన సభ్యులు ఆదేశానుసారం మున్సిపల్ కార్పోరేషన్, సింగరేణి సంస్థ ఆర్జి-1 ఏరియా సహాకారము అందించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం భక్తుల సౌకర్యార్థం శ్రీసమ్మక్క సారలమ్మ వన దేవతల జాతర ప్రాంగణంలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం జరిగినదని తెలిపారు.ఇట్టి జాతర కార్యక్రమములో అమ్మవార్ల దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులందరూ తరలిరావాలని తెలిపారు. ఆలాగే అమ్మవార్ల కృపతో ఆర్జీ. 1 ఏరియా లోని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా మేడం గారు సేవా సభ్యులందరికీ అమ్మవార్ల ధర్శనం చేయించిన పిదప ప్రతి ఒక్క సేవా మహిళకు గాజులు కొని ఇవ్వడం జరిగినది మరియు అందరికి భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో అనిత తో సేవా సెక్రటరి భీనాసింగ్, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష, స్వరూప, అంజలి, సునీతా సేవా సభ్యులు సత్యవతి, రమాదేవి, సునీతా, లత, అంజలి, శ్రుతిమ, వనిత, సుజాత అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.



## ఉత్తమవిద్యుత్ సహాయ హెల్పర్‌ను సన్మానించిన పంచాయతీ పాలక వర్గం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-28(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామ పరిధిలో విద్యుత్ అసిస్టెంట్ హెల్పర్ గా విధులు నిర్వర్తిస్తున్న యాడా రపు అశోక్ కు గణతంత్ర దినోత్సవ ము పురస్కరించుకొని. ఉత్తమ ఉద్యోగి గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న నేపథ్యంలోబుధవారం చీకోడ్ గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు వారి పాలకవర్గం గ్రామపంచాయతీ వద్ద శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీగా పని చేస్తూ ఉన్న వారిని ఎప్పుడూ ప్రభుత్వ గుర్తిస్తుంది,ఇలాంటి ఉత్తమ పదవులు ,అవార్డుల మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గంతో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నల్లగండ్ల డివిజన్ అభివృద్ధి కొరకై కృషి చేస్తాను

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్



శేరిలింగంపల్లి ప్రతినిధి: నల్లగండ్ల డివిజన్ కొరకు అహర్నిశలు కృషి చేస్తానని డివిజన్లో మౌలిక వసతులను ప్రత్యేక ఎజెండాగా తీసుకొని నల్లగండ్ల డివిజన్ అభివృద్ధిలో భాగమైతానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగండ్ల డివిజన్ అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తాను అని, డివిజన్లో మౌలిక వసతులను ప్రత్యేక ఎజెండాగా తీసుకొని నల్లగండ్ల డివిజన్ అభివృద్ధిలో భాగమైతానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ అన్నారు. బుధవారం పలువురు నల్లగొండ డివిజన్ కు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు పార్టీ కార్యాలయంలో కలిసి కాబోయే కార్పొరేటర్ కు అభినందనలు తెలిపారు. నల్లగండ్ల డివిజన్ అభివృద్ధి ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశం జరిగింది.

## పెద్దపల్లి మున్సిపల్ ఎన్నికలు: తొలి రోజు 52 నామినేషన్లు

- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 28 అక్షరం న్యూస్;

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా మొత్తం 50 మంది అభ్యర్థులు 52 నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు తెలిపారు.ఈరోజు స్వీకరించిన నామినేషన్ల వివరాల ప్రకారం వార్డు--1లో 2, వార్డు--2లో 0, వార్డు--3లో 0, వార్డు--4లో 2, వార్డు--5లో 2, వార్డు--6లో 0, వార్డు--7లో 0, వార్డు--8లో 1, వార్డు--9లో 3, వార్డు--10లో 1, వార్డు--11లో 4, వార్డు--12లో 2, వార్డు--13లో 3, వార్డు--14లో 1, వార్డు--15లో 3, వార్డు--16లో 1, వార్డు--17లో 2, వార్డు--18లో 2, వార్డు--19లో 1, వార్డు--20లో 2, వార్డు--21లో 1, వార్డు--22లో 1, వార్డు--23లో 1, వార్డు--24లో 1, వార్డు--25లో 0, వార్డు--26లో 1, వార్డు--27లో 1, వార్డు--28లో 3, వార్డు--29లో 2, వార్డు--30లో 1, వార్డు--31లో 1, వార్డు--32లో 4, వార్డు--33లో 1, వార్డు--34లో 1, వార్డు--35లో 1, వార్డు--36లో 0 నామినేషన్లు దాఖలయ్యాయి.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని, నిబంధనల మేరకు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుది పోటీ స్పష్టమవుతుందని తెలిపారు.

# తెలంగాణ పట్టణాల్లో ఎన్నికల సమరం...!

- మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- పెద్దపల్లి జిల్లాలో రాజకీయ వేడి

దొమ్మటి రాజేష్, పెద్దపల్లి;

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సంవత్సరానికి గాను ఎన్నికల షెడ్యూల్?ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ గజిట్ ఎక్స్?ట్రార్డినరీలో అధికారికంగా నోటిఫికేషన్ జారీ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

### ఇదే అధికారిక ఎన్నికల షెడ్యూల్

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్

జనవరి 28, 2026 (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం (ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు)

జనవరి 30, 2026 (శుక్రవారం) నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ

జనవరి 31, 2026 (శనివారం) నామినేషన్ల పరిశీలన

ఫిబ్రవరి 1, 2026 (ఆదివారం) తిరస్కరణపై అప్పీళ్లకు గడువు

ఫిబ్రవరి 2, 2026 (సోమవారం) అప్పీళ్ల పరిష్కారం

ఫిబ్రవరి 3, 2026 (మంగళవారం) అభ్యర్థిత్వ ఉపసంహరణకు చివరి తేదీ

ఫిబ్రవరి 11, 2026 (బుధవారం) పోలింగ్ (ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు)

ఫిబ్రవరి 13, 2026 (శుక్రవారం) ఓట్ల లెక్కింపు

ఓట్ల లెక్కింపు పూర్తైన వెంటనే ఫలితాల ప్రకటన

### పెద్దపల్లి జిల్లాలో వేడెక్కిన మున్సిపల్ రాజకీయం



ఈ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లాకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. జిల్లాలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, అలాగే పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి.

రిజర్వేషన్ల ప్రకారం రామగుండం కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎస్సీ జనరల్?కు, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించడంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.



### షెడ్యూల్ విడుదలతో ఆశావహుల హడావుడి

ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పెద్దపల్లి జిల్లా పట్టణాల్లో ఆశావహులు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారు. టికెట్ కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు పెరిగాయి. ఇప్పటికే ఒకే వార్డు నుంచి ఇద్దరు, ముగ్గురు పోటీ పడుతుండటంతో గెలుపు గుర్రాలు ఎవరు అనే అంశంపై అధికార పార్టీ సర్వేలు ముమ్మరం చేసింది.

### కాంగ్రెస్ ముందస్తు వ్యూహాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ముందుగానే జిల్లాకు ఒక మంత్రి చొప్పున బాధ్యతలు అప్పగించారు. పట్టణాలకు భారీ నిధులు కేటాయించడంతో పాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు కూడా పూర్తిచేశారు. కొన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్, కార్పొరేషన్ అభ్యర్థులను ముందే ప్రకటించి రాజకీయంగా పైచేయి సాధించేందుకు ప్రయత్నిస్తోంది.

### ప్రతిపక్షాలకు సవాల్

మరోవైపు టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ ఈ ఎన్నికల్లో కొంత వెనుకంజలో ఉన్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో పార్టీ వ్యూహాలను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంటున్నారు. అధికార పార్టీ పై విమర్శలకే పరిమితమైన టిఆర్ఎస్ పార్టీ నాయకులు సంస్థ గతంగా పార్టీని బలోపేతం చేయడంలో శ్రద్ధ తీసుకోవడం లేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

జాతీయ పార్టీ అయిన బీజేపీ కూడా తమ పట్టు నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, స్థానికంగా బలమైన అభ్యర్థుల కొరత ఎదురవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### కవిత నిర్ణయం... కొత్త రాజకీయ సమీకరణాలు

బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మున్సిపల్ పోరులో నిలవాలని నిర్ణయించడంతో పెద్దపల్లి జిల్లా రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. పార్టీ ఇంకా ఏర్పాటు కాలేకపోయినా 'సింహం' గుర్తుతో తమ అనుచరులను మున్సిపల్ బరిలో నిలబెట్టే దిశగా ఆమె అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కొలిపాక శ్రీనివాసును ప్రకటించి కవిత ముందంజలో ఉన్నారు.

### రసవత్తరంగా మారనున్న పెద్దపల్లి పట్టణ పోరు

ఈ అన్ని పరిణామాలతో పెద్దపల్లి జిల్లాలో జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు హోరాహోరీగా సాగనున్నాయి. అధికార పార్టీ దూకుడు, ప్రతిపక్షాల వ్యూహాలు, కొత్త రాజకీయ శక్తుల ప్రవేశం... చివరికి పట్టణ ఓటరు తీర్పు ఎవరి వైపు నిలుస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

# హామిలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని కార్పోరేషన్ ఎన్నికల్లో నీలదీయండీ

- ఎన్నికల కోడ్ అధికార పార్టీ కి వర్తించాదా
- రామగుండానికి బీ.ఆర్.ఎస్ పార్టే శ్రీరామరక్ష
- కార్పోరేషన్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి బుద్ది చెప్పి బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించండీ
- మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్


గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను అమలుపర్చకుండా ప్రజలను మట్టసం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్పోరేషన్ ఎన్నికల్లో ఓట్లు అడిగెందుకు వస్తే కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును చూపించి ప్రజలు నీలదీయాలని.... అబద్దాలకు మట్టసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీ కి బుద్దిచేప్పి బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ గారు అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు చేయకుండా మెండి చెయ్యి చూపిందన్నారు. ఎన్నికల సమ యంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నికలు కోడ్ అమల్లోకి రావడంతో మున్సిపల్ సిబ్బంది బీ.ఆర్.ఎస్ పార్టీ కి చెందిన ప్లేక్సీలను మాత్రమే తోలగించిందని కాంగ్రెస్ పార్టీ ప్లేక్సీలను తోలగించపోవాడానికి కారణం ఎమీటన్నారు. అధికార పార్టీ కి ఎన్నికల కోడ్ వర్తించదా అని ఆయన ప్రశ్నించారు. బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పార్టీ సర్వే సమన్వయ కమిటిలు ఎంపిక చేస్తాయని సోషల్ మీడియా లో ఆశవహులు తమకే టికెట్ వచ్చిందని ప్రచారాలు చెయవద్దన్నారు. కలసి కట్టుగా పని చేసి రామగుండం మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవద్దమని పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి నడిపెల్లి అభిషేక్ రావు గోపు అయులయ్య యాదవ్ నారాయణదాసు మారుతి చింటూ శాంతలక్ష్మి ఆవునూరి వెంకటేష్ బచ్చాల రాములు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## మొదటిరోజు అరకొరగా నామినేషన్లు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగరపాలక సంస్థకు ఈనెల 11న జరుగుతున్న కార్పొరేషన్ డివిజన్ ఎన్నికల్లో మొదటి రోజు నామినేషన్లు అంతంత మాత్రమే పడ్డాయి. బుధవారం కార్పొరేషన్ లోని ఐదు నామినేషన్ కేంద్రాలలో నామినేషన్లు వేయడానికి పెద్దగా అభ్యర్థుల ఆసక్తి చూపలేదు. శుక్రవారం నాటికి నామినేషన్లు వేయాల్సిన తరుణంలో పోటీ చేసే అభ్యర్థులు కొంతమంది తమ నామినేషన్ పత్రాలు తీసుకెళ్లారు. సమ్మక్క సారలమ్మ జాతర హడావిడిలో చాలామంది ఈ ఎన్నికల పట్ల ముగ్గు చూపలేదు. గురువారం శుక్రవారం పెద్ద ఎత్తున నామినేషన్లు పడే





అవకాశం ఉంది ఒక్కో డివిజన్ నుంచి కనీసం 20 మంది పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. హఠాత్తుగా ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో చాలామంది కులం సర్టిఫికెట్లు మున్సిపల్ పనుల కట్టిన రసీదులు తదితర పత్రాలు సేకరించడంలో వెనుకబడ్డారు. ఇంకా రాజకీయ పార్టీలు కూడా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. ఏ డివిజన్లో ఎవరికి టికెట్ వస్తుందో అని రాజకీయ పార్టీల నాయకులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీల టిక్కెట్ల కోసం ఆశావహులు పోటాపోటీగా ఎదురుచూస్తున్నారు. కాగా బుధవారంపద్నాలుగు, పదహారు,ఇరవై నాలుగు డివిజన్లలో రెండు చొప్పున, పది, పంతొమ్మిది ,ఇరవై,ముప్పది,ముప్పది మూడు,యాభయ్ ఐదు, యాభయ్ ఏడు డివిజన్ లలో ఒకటి చొప్పున నామినేషన్ లు దాఖలు అయ్యాయి.

## ఆత్మీయులను గుర్తు చేసుకోవడానికి పేదవారినీ ఆదుకోవడం నిజమైన సంస్మరణ




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆత్మీయుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా ఆపన్నులకు అన్నదానంగాని, ఆర్థిక చేయూతనివ్వడంగాని చేయడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి, సంస్మరణ అని పలువురు పేర్కొన్నారు. సింగరేణి మాజీ సీనియర్ ఆయా, దివంగత పోతుల సంపూర్ణమ్మ 5వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె కుమారుడు చంద్రపాల్ చేతుల మీదుగా ఖని బస్టాండ్ పక్కనున్న నిరాశ్రయుల ఆశ్రమ కేంద్రంలో డయాలసిస్ పేషెంట్లు, దివ్యాంగులు, వృద్ధులకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలంకూస్, ఫౌండేషన్ నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, మేజిక్ రాజా మాట్లాడుతూ దాదాపు నాలుగు దశాబ్దాలు వైద్య రంగానికి ఆమె అందించిన సేవలను కొనియాడారు. ఆమె చూపిన ఆదరణ, ఆప్యాయతలను గుర్తు చేసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాగుల రామ్మోహన్, మేజిక్ హరి, సమ్మయ్య, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## పులి సంచరిస్తోంది.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -28(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలము చిప్పలపల్లి గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తుందని అటివిశాఖ అధికారి అంజలి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు రాత్రి వేళలో పొలాల దగ్గరికి వెళ్లకూడదని, ఉదయం ఏడు తర్వాతనే పొలాల వద్దకు వెళ్లాలి అని సూచించారు. చేతిలో కర్ర పట్టుకొని వెళ్ళాలని పశువులు గేదలు ,మేకలు, ఆవులు, వివిధ రకాల పశువులను పొలాల వద్ద ఉంచకూడదన్నారు.కొత్తపులి కావడంతో అనువైన ప్రదేశం ఎంచుకునేందుకు తిరుగు తోందని ప్రజలు వ్యవసాయ చేనులకు వెళ్లే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జతకట్టే సీజన్? కావడంతో అనువైనప్రదేశాన్ని వెతు క్కొంటూ సంచరిస్తోందన్నారు. పులి కనిపించినట్లయితే అటవీ అధికారులకు సమాచారం అందించాలన్నారు గోపాలపల్లి అటవీ ప్రాంతంలో కూడా తిరుగుతుంది అక్కడ ఉన్నటువంటి గ్రామస్తులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని రెండు గ్రామాలకు ప్రజలకు సూచించారు ఆమె వెంట అటవీ శాఖ అధికారులు గ్రామస్తులు ఉన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న మోడీకి బుద్ధి చెప్పాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతలు




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక కూలి వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ బుధవారం దేశవ్యాప్తంగా నిరసన దినం పాటించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక ఎన్టిపిసి రెండవ లేబర్ గేటు వద్ద మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన దినంగా పాటించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్

జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ఇసంపల్లి రాజేందర్ లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మికులకు హక్కులు లేకుండా రక్షణ లేకుండా దుర్మార్గమైన విధానాలు కొనసాగిస్తుందని విదేశీ మరియు స్వదేశీ కార్పొరేట్లకు అనుకూలంగా వారి ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేస్తుందని కార్మికుల హక్కులను కాలరాస్తుందని మరోవైపు దేశవ్యాప్తంగా రైతాంగంపై దాడులు చేస్తుందని ఇంకోవైపు ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని ప్రవేశపెట్టిందని కార్పొరేట్ల ప్రయోజనం కోసం పర్యావరణ విధ్వంసాన్ని చేస్తూ ఆదివాసుల హక్కులు కాల రాస్తున్నారు మరోవైపు మతపరమైన దాడులను కొనసాగిస్తుందని ప్రజల హక్కుల్ని కాపాడడం కోసం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని జూపాక శ్రీనివాస్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న ఇసంపల్లి రాజేందర్ ఆడెపు శంకరన్న గొల్లపల్లి చంద్రన్న మార్త రామన్న పొల్లూరి భూషణం రాయమల్లు. పోచం నర్సయ్య లక్ష్మి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర ఎప్పుడు స్థిరంగా ఉండదు..

# ఆయుధాలు విడిచి పెట్టినందుకు మేము దేశద్రోహులం కాదు

- మేధావులకు విన్నపం
- నిర్భయ్


జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విప్లవోద్యమ చరిత్ర కేవలం సాయుధ తిరుగుబాటు గాధ మాత్రమే కాదు, అది విప్లవోద్యమ వ్యూహాత్మక పునః మూల్యాంకనం, కొత్త మార్గాల అన్వేషణ!(ఆయుధాలు విడిచిపెట్టినందుకు మమ్మల్ని దేశద్రోహులు, పలాయనవాదులు, రివిజనిస్టులు అని ఆరోపిస్తూ, తోసిపుచ్చుతున్న పిడికెడు మంది 'మేధావుల', మేధావీ సమూహ నిరంతర నిరాధారమైన స్వీయాత్మక కువిమర్శలను ఈ వ్యాసం విమర్శనాత్మకంగా సమీక్షిస్తుంది. )నేడు, కొంతమంది 'మేధావులు' ఆయుధాలు వదలినందుకు మమ్మల్ని దేశద్రోహులు, పలాయనవాదులు, రివిజనిస్టులుగా ముద్ర వేస్తున్నారు. కనీసం సమయమైనా ఇవ్వకుండా మమ్మల్ని తులనాడుతున్నారు. ఈ ధోరణి నైతికంగా సంకుచితమైనదే కాకుండా మార్క్సిస్ట్ పద్ధతికి కూడా విరుద్ధమని నేను నమ్ముతున్నాను. చరిత్ర ఎప్పుడూ స్థిరంగా ఉండదు. ఇది సంస్థాగత నిర్మాణాలు, ఉత్పత్తి సంబంధాలు, అధికార రూపాలు నిరంతరం మార్పులకు లోనవుతుంటాయి. ప్రజలే చరిత్ర నిర్మాతలు అన్నాడు మార్క్స్. కానీ వారు తమకు తోచినట్లు దానిని నిర్మించలేరు, వారసత్వంగా ఒనగూడిన పరిస్థితులకు లోబడే నిర్మిస్తారు. దీని అర్థం పరిస్థితులు మారితే, పోరాట వ్యూహాన్ని మరియు పోరాట రూపాలను మార్చడం సైద్ధాంతిక పతనం కాదు, చారిత్రక కర్తవ్యం అవుతుంది. మేము క్రియాశీలంగా ఉన్న ప్రాంతాలలో, సాయుధ పోరాటం ద్వారా విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన క్రమంలో, మేము కొన్ని చారిత్రక తప్పులు చేసింది నిజం. నిర్దిష్ట పరిస్థితులను క్షుణ్ణంగా విశ్లేషించడంలో విఫలమయ్యాము, కాలం చెల్లిన పోరాట రూపాలు, మార్పుకు అతీతమైన, బలమైన అనుభవవాద వలయంలో కూరుకుపోయాం. ఫలితంగా, సరైన సమయంలో, సరైన నిర్ణయాలు తీసుకోని ఉద్యమాన్ని నూతన దిశలో, బలోపేతం చేసి, కొత్త ఎత్తులకు తీసుకెళ్లడంలో విఫలమయ్యాము, ఫలితంగా నేటి అనివార్య పర్యవసానాలను అనుభవిస్తున్నాము. దీనికి ఇప్పటికీ ఎంతో మూల్యం చెల్లిస్తునే వున్నాము. నేను ఈ వ్యాసం రాస్తున్నప్పుడు, బీజాపూర్?లో జరిగిన ఒక భయంకరమైన ఎన్?కౌంటర్?లో దిలీప్ వెడ్జాతో సహా మా ప్రియమైన ఆరుగురు సహచరులను మేం కోల్పోయాము. ఇంతలో, జార్ఖండ్?లో, ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు సహా మొత్తం 21 మందిని కోల్పోయాము. ఈ చారిత్రక తప్పిదాలను ఎప్పటికైనా మరచిపోగలమా? ఆ ప్రాంతాలలో నేడు 30 లేదా 40 సంవత్సరాల క్రితం ఉన్న విధంగా పరిస్థితి లేదు. అపూర్వమైన స్థాయిలో సైనికీకరణ జరిగింది. సాయుధ పోరాటం కొనసాగించే పరిస్థితులు ఇప్పుడు లేవు. ప్రతికూలతలు పరాకాష్టకు చేరాయి. ఉపాధి కోసం కాలానుగుణ వలసలు పోవడం రిక?ట్ మెంట్ ను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. కొద్ది సంవత్సరాల క్రితమే పాత పద్ధతిలో మిలీషియాను ఏర్పాటు చేయడం సాధ్యం కాదనిపించింది. ఇంకా ఇప్పటికీ అవే పోరాట రూపాలతో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లలేమని తేలిపోయింది. కేవలం ఉద్యమ ప్రాంతాలలోనే కాదు, భారతదేశ అంతటా, నూతన రూపాలలో రాజకీయ, విప్లవకర ఉద్యమం/పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కొత్త అవకాశాలు ఉద్భవిస్తున్నాయి. దీనిని లోతుగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించకుండా, ఈ పోరాటంలో ఆయుధాలను వదులుకోవాలనే నిర్ణయాన్ని నైతిక చట్రంలో బంధించి, ద్రోహం లేదా విశ్వాసఘాతుకానికి పాల్పడడం అంటూ రివిజనిస్టు ముద్ర వేయడం, వాస్తవానికి వస్తువుగత పరిస్థితుల విశ్లేషణల నుండి చిత్తగించమే!. నేడు, మేధావులనే వాళ్లు, సనాతన మార్క్సిస్టు పండితులు, పోరాట క్రమంలో తీసుకునే చిన్నా, పెద్ద ప్రతి నిర్ణయాన్ని రివిజనిజపు భూతద్దంలో చూడటం అలవాటు చేసుకున్నారు. లెనిన్ బెర్న్?స్టెయిన్ రివిజనిజాన్ని తీవ్రంగా వ్యతిరేకించినప్పుడు, అతను దానిని విస్తృత సందర్భంలో చేశాడు. ఎందుకంటే, వాస్తవానికి, బెర్న్?స్టెయిన్ ఆలోచనలు మార్క్సిజానికి పూర్తి ద్రోహం తలపెట్టినవి. లెనిన్ విప్లవానికి బదులుగా సంస్కరణవాదాన్ని స్వీకరించినందున బెర్న్?స్టెయిన్?ను రివిజనిస్ట్ అని పిలిచాడు. అతని సిద్ధాంతాలు దోపిడీ వర్గాల వ్యవస్థను బలహీనపరచడానికి బదులుగా బలోపేతం చేశాయి. వర్గ పోరాటాన్ని బలహీనపరిచాయి. మార్క్స్ తలపెట్టిన విప్లవం, వర్గ పోరాటం, పెట్టుబడిదారీ విధానం అంతానికి బదులుగా, బెర్న్?స్టెయిన్ ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క సంస్కరణ మరియు శాంతియుత సోషలిజాన్ని సమర్థించాడు. వర్గ పోరాటం, విప్లవం, శ్రామికవర్గ నియంతృత్వం యొక్క ప్రాథమిక మార్క్సిస్ట్ సూత్రాలను వదిలివేయాలనే ఆలోచనను ఆయన ప్రతిపాదించారు. అంటే, మార్క్సిజం యొక్క ఆత్మను తొలగించడం గురించి



ఆయన మాట్లాడాడు. దోపిడీ వ్యవస్థలో దోపిడీ వర్గాలతో దోపిడీకి గురైన మరియు అణచివేతకు గురైన వర్గాల శాంతియుత సహజీవనం గురించి ఆయన మాట్లాడాడు. అంటే, అది విప్లవ అవసరాన్ని తిరస్కరించింది. వ్యవస్థలో అల్పమైన సంస్కరణల కోసం వాదించింది. వ్యవస్థలో చేసే ఏవైనా సంస్కరణలు దానిని సమూలంగా నాశనం చేయవు, అందుకు బదులుగా దానిని బలోపేతం చేస్తాయని మనం అర్థం చేసుకోవాలి. ప్రభుత్వ సంస్కరణలు మరియు సంక్షేమ పథకాలు దోపిడీకి గురైన వర్గాలను బానిసలుగా మారుస్తాయి. మార్క్స్ అపూర్వమైన, విప్లవాత్మకమైన గతితార్కిక భౌతికవాద సిద్ధాంతాన్ని అందించాడు, అది ఒక శాస్త్రీయ సిద్ధాంతం. చారిత్రక సత్యం ఏమిటంటే లెనిన్ దానిని అభివృద్ధి పరిచి రష్యన్ పరిస్థితులకు అన్వయించాడు. మావో దానిని చైనా సమాజ నేపథ్యంలో దానిని అన్వయించడమే కాకుండా అభివృద్ధి చేయడం ద్వారానే అక్కడి విప్లవాలు విజయవంతమయ్యాయి. ఇది నిజమైన మార్క్సిజం యొక్క శాస్త్రీయ, హేతుబద్ధమైన అన్వయింపు. ప్రతి చారిత్రక అనుసరణను రివిజనిజం అని పిలిస్తే, అది మార్క్సిజం యొక్క గతితార్కిక భౌతికవాద సూత్రానికే విరుద్ధంగా ఉంటుంది.(ప్రస్తుతం విమర్శలు చేస్తున్నవారు, ఆరోపణల దాడి చేస్తున్నవారు మార్క్సిస్టు సిద్ధాంతం పవిత్రమైన మార్పుకు అతీతమైన మత గ్రంథం కాదని, అది సజీవమైనదనీ దాని లక్ష్యం వాస్తవాన్ని అర్థం చేసుకొని దానిని మార్చడమే పని గ్రహించాలి. ఆయుధాలు వదులుకున్నందుకు మమ్మల్ని దేశద్రోహులుగా కొందరు పిలుస్తున్నారు. ద్రోహానికి వారు ఇస్తున్న నిర్వచనం ఏమిటో నేను వారి నుండి తెలుసుకోవాలనుకుంటున్నాను. ద్రోహం అంటే కేవలం ఒక పోరాట రూపాన్ని తాత్కాలికంగా లేదా ప్రతికూల పరిస్థితుల్లో వదిలివేయడమే ద్రోహం కాదు. దోపిడీ వర్గాలతో రాజీపడి, వారి పక్షాన నిలిచి, వారి కొమ్ము కాస్తుంటే, అణగారిన వర్గాల ప్రయోజనాలను విడిచిపెట్టినట్లయితే మమ్మల్ని దేశద్రోహులుగా ముద్ర వేయడం న్యాయమే. కానీ మమ్మల్ని దేశద్రోహులుగా ముద్ర వేయడానికి మేము ఇప్పటివరకు అలాంటివి ఏమీ చేయలేదు. ఒక వ్యక్తి, లేదా వ్యక్తుల సమూహం, ఒక పార్టీ, లేదా పార్టీలోని ఒక సమూహం తాత్కాలికంగా వర్గ పోరాటం లోని ఒక పోరాట రూపాన్ని తాత్కాలికంగా విడిచిపెట్టి, మారిన పరిస్థితులకు అనుగుణంగా రాజకీయ పార్టీ, విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధాంతిక పోరాటం తలపెట్టడం, వర్గ పోరాటంలో కొత్త మార్గాలను అన్వేషిస్తుంది. ఆయుధాలను విడిచిపెట్టి, విశాల ప్రజలలోకి వెళ్లి కొత్త తరహాలో నిర్మాణ రూపాలను నెలకొల్పడానికి ప్రయత్నిస్తే, అది ద్రోహం కాదు, కొత్త తరహా వర్గ పోరాటం. మారిన పరిస్థితులకు అనుగుణంగా భారతదేశ విప్లవానికి కొత్త దిశానిర్దేశం చేస్తూ, కొత్త రూపంలో విప్లవోద్యమాన్ని పురోగమింప చేయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే, వారిని ఆగమేఘాల మీద రివిజనిస్టుల శిబిరంలో చేర్చడం, వారిని విప్లవ ద్రోహులుగా ముద్ర వేయడం, మేధావుల పద విన్యాసం, సైద్ధాంతికంగా పస లేని సులువైన కార్యం తప్ప మరొకటి కాదని నేను భావిస్తున్నాను. మీతో సహా మనమందరం, , వర్గ పోరాటం కేవలం అడవులు, కొండలకే పరిమితం కావాలని కోరుకోవడం లేదు.. అది పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు, విశాల ప్రజా రాసులకు చెందిన జన సముదాయాలు దేశంలో ఏ మూలనున్నా అక్కడికి విస్తరించి వారితో మమేకం కావాలంటున్న నాతో మీరు ఏకీభవించరా? ఏ ఉద్యమం అయినా, అది ఎంత విప్లవాత్మకమైనదైనా, స్వీయ విమర్శకు, వాస్తవాలను ఎదుర్కోవడానికి భయపడితే, చివరికి అది తన ఉనికినే కోల్పోతుందని చరిత్ర నిరూపించింది.(ప్రస్తుతం అనుకూలంగా లేని పరిస్తితులలో) సాయుధ పోరాటం సమాజంలోని విశాల ప్రజారాసుల నుండి దూరం చేయడమే కాకుండా ఉద్యమం విస్తరించడానికి గల రాజకీయ అవకాశాలను పరిమితం చేస్తుంటే, దానిని తిరిగి మూల్యాంకనం(సమీక్షించి) చేసి విప్లవ పోరాటాన్ని కొత్తగా ముందుకు తీసుకెళ్లడం ఒక చారిత్రక బాధ్యత అవుతుంది. ఈ బాధ్యతను నెరవేర్చడానికి ఎంతో ధైర్యం కావాలి. ఇది ద్రోహమో లేదా పిరికితనమో కాదు. ఆయుధాలు వదిలినందుకు, మమ్మల్ని తిడుతూ, స్వీయాత్మక, నిరాధార ఆరోపణలను ఎంతో ఆసక్తిగా వారిని, ద్రోహులు, విశ్వాసఘా తకులు, రివిజనిస్టులు అంటూ నిందిస్తూ తమ వాక్చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్న వారిని, శత్రు వర్గాలలో చేరి వారి పల్లకి మోస్తున్నామని ఆరోపిస్తున్న వారిని, నేను ఒకే ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాను: వారు కగార్ దాడులు మధ్య గెరిల్లా జోన్లలోకి వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిస్థితిని నిష్పాక్షికంగా అధ్యయనం చేశారా? గెరిల్లా జోన్లలో ప్రస్తుత పరిస్థితిని, సాయుధ పోరాట అనుకూల ప్రతికూలతలు అర్థం చేసుకున్నారా వారు ప్రస్తుత పరిస్థితుల యొక్క సూక్ష్మ, సమతుల విశ్లేషణకు పూనుకున్నారా? లేదా వారు క్షేత్ర స్థాయి వాస్తవాలు అనుభవాలతో సంబంధం లేకపోవడం వల్ల ఈ ఆరోపణలు చేస్తున్నారా? వారు విప్లవం పట్ల కేవలం వీరోచిత దృష్టితో ప్రభావితమై మాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారా వారికి మా ఏకైక అభ్యర్థన ఏమిటంటే వారు మాపై ఇంత త్వరగా తీర్పు చెప్పకూడదు. విప్లవం కేవలం పాండిత్యం ప్రకర్శనలతో లేదా వీరోచిత ప్రగల్భాలతో సాధ్యం కాదు. అది నిర్దిష్ట సామాజిక, రాజకీయ వాస్తవాలను ఎదుర్కొంటూ ముందుకు పోతుందని మేము వారికి చెప్పాలనుకుంటున్నాము. విప్లవం కేవలం సంప్రదాయ, స్థిరపడిన ఒకే ఒక మార్గం - తుపాకీ - ద్వార సాగుతుందని నమ్మేవారు మార్క్సిజాన్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. వాస్తవానికి, విప్లవం అనేది ఎలాంటి ధార్మిక ప్రక్రియ కాదు, ఒకసారి ప్రారంభించిన తర్వాత, చివరి వరకు అదే రూపంలో అనుసరించాలి అని ఏమీ లేదు. విప్లవం ఒక భౌతిక ప్రక్రియ. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వర్గ పోరాటం నిర్వహించాలి. వర్గ పోరాటం లోని అనేక రకాల పోరాట రూపాలలో సాయుధ పోరాటం అనేది ఒక నిస్సందేహంగా ఉన్నతమైన పోరాట రూపం, ఏకైక పోరాట రూపం కాదు. పరిస్థితులు మారితే, వర్గ పోరాట రూపం కొత్త రూపాన్ని సంతరించుకుంటుంది. ఇది గతితర్కం. విప్లవాత్మక విధేయతకు ఏకైక రుజువు ఆయుధాలు చేపట్టడం మరియు పోరాడటం అని నమ్మేవారు తప్పు అని నేను చెబుతాను. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వర్గ పోరాట రూపం మారాలి.

ఆయుధాలు కేవలం ఒక సాధనం, విప్లవానికి అంతిమ లక్ష్యం కాదు. సాయుధ పోరాటం అనేది అంతిమ లక్ష్యం కాదు, చారిత్రక పరిస్థితులకు అనుగుణంగా స్వీకరించబడిన అనేక రకాల పోరాటాలలో అది ఉన్నతమైనది. పరిస్థితులు మారినప్పుడు, వర్గ పోరాటాన్ని కొనసాగించడానికి ఈ రూపాన్ని తాత్కాలికంగా త్యజించాల్సి రావచ్చు! అలా చేయడం విప్లవానికి ద్రోహం చేయడం కాదు. ఆయుధాలను వదులుకోవడం అంటే వ్యవస్థతో రాజీ పడటం కాదు. విప్లవం అనేది ఏ ఒక్క సాధనం ఉండటం లేదా లేకపోవడం ద్వారా సాధించబడదు, కానీ ప్రజా చైతన్యం మరియు భారీ సంస్థను మేల్కొల్పడం ద్వారా సాధించబడుతుంది. ప్రజాభిప్రాయం ఏర్పడటం ద్వారా ఇది సాధించబడుతుంది. మార్క్సిస్ట్ బేసిక్ పద్ధతి చరిత్ర డైనమిక్ అని మనకు బోధిస్తుంది. దానిని స్థిరంగా మార్చడానికి ప్రయత్నించే వారు చారిత్రక ప్రక్రియ నుండి దూరంగా ఉంటారు. నిజమైన విప్లవకారుడు అంటే వాస్తవికతను ఎదుర్కొని, స్వీయ విమర్శలో పాల్గొని, పరిస్థితులకు అనుగుణంగా, పాత పోరాట రూపాలను విడిచిపెట్టి, విప్లవానికి కొత్త మార్గాలను అన్వేషించేవాడు. విప్లవం గురించి రాయడం సులభం అయితే, దానిలో జీవించడం చాలా కష్టం. మనలో కొందరు 30 సంవత్సరాలు, కొందరు 40 సంవత్సరాలు, మరికొందరు 50 సంవత్సరాలు జీవించారు. విప్లవం యొక్క రొమాంటిక్ దృక్పథాల ద్వారా నడపబడుతున్నప్పటికీ, దానిని వాస్తవానికి జీవించడానికి మైళ్ళ దూరంలో ఉన్న వారందరికీ, విప్లవం కవిత్వం కాదని నేను చెప్పాలనుకుంటున్నాను; ఇది కఠినమైన, భౌతిక పోరాటం, మరియు ప్రతి పోరాటం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దాని సాధనాలను మరియు మార్గాలను మార్చుకోవాలి మరియు అన్వహించాలి. చివరగా, ఆయుధాలు అప్పగించడం ఎల్లప్పుడూ ఓటమిని సూచించదని నేను చెప్పాలనుకుంటున్నాను. కొన్నిసార్లు ఇది విప్లవాత్మక పోరాటం యొక్క వ్యూహాత్మక పునఃసృష్టి కూడా కావచ్చు.



## రామగుండం కార్పొరేషన్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి

- మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నగర కార్పొరేషన్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ఆ పార్టీ శ్రేణులు కృషి చేయాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం రామగుండంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రామగుండం కోల్ బెల్ట్ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రతి ఓటరుకు వివరించాలని సూచించారు. ఇప్పుడు జరగబోయే 60 డివిజన్లలో గెలుపుకు ఐఖ్యంగా కృషి చేయాలి. క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పని చేయాలి. ప్రజల మద్దతు, ప్రజల వెన్నంటి ఉన్న గెలుపు గుర్రాలకే పార్టీ నాయకత్వం టికెట్లు ఇస్తుంది. టికెట్ రాని ఆశావహులు నిరాశ నిస్పృహలకు లోను కావద్దు. ఓపిక, సహనం అవసరం. కాంగ్రెస్ పార్టీ మీ సేవలను గుర్తించి తగిన గుర్తింపు, సముచిత స్థానం కల్పిస్తుంది. పార్టీ, నిత్యం ప్రజల వెంట ఉన్నవారిని పదవులే వెతుక్కుంటూ వస్తాయి. పార్టీలో క్రమశిక్షణ కలిగిన వారికి సరైన అవకాశాలు కల్పిస్తాం.

### వ్యక్తిగతంగా పార్టీకి ఎవరిపై కోపం ఉండదు.

అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రిపోర్ట్ ఆధారంగా పార్టీ బీ ఫారాలు ఇస్తుంది. టికెట్ రాని వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి. పత్రికలు, సోషల్ మీడియా యూట్యూబ్ ల్లో ప్రభుత్వంపై అసత్య కథనాలు, పోస్ట్ లను తిప్పికొడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశం చేశారు. రామగుండం పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని మంత్రి జూపల్లి ఈ సందర్భంగా చెప్పారు.



## మిషన్ భగీరథ త్రాగు నీటి పై సర్పంచ్‌ల ఆవేదన

- మిషన్ భగీరథ నీటి సరఫరా లో అంతరాయం పై ఆగ్రహం



ముస్తాబాద్ జనవరి 28 (జనం సాక్షి )

ముస్తాబాద్ మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లచ్చాలు ఆధ్వర్యంలో నూతన సర్పంచులు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వేసవి కాలము లో త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తుగా సర్పంచులకు అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశం లో సర్పంచులు గ్రామాలలో నీటి సమస్య పై ఏకరువు పెట్టారు. మోటార్లు మారమ్మత్తు లేక. గ్రామంలో మిషన్ భగీరథ నీరు అందించలేకపోయారాని. పైపు లైన్ కోసం. సిసి రోడ్లను తవ్వి ఎక్కడికి అక్కడే వదిలేశారని అధికారుల దృష్టికి తీసుకచ్చారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లో అధికారుల నిర్లక్ష్యంతోనే నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని అన్నారు గతంలో అధికారులు మిషన్ భగీరథ పైప్ లైన్, ట్యాంక్ లో ఏర్పాట్లు నాణ్యత పాటించలేదని కొన్ని ట్యాంకులకు పాత ట్యాంకులకు రంగులు వేసి బిల్లులు పొందాలని కూడా సరిగా వేయలేదని అన్నారు నాసిరకం పైపులు వేయడంతో పైపులు లికేజి కావటం వలన పంచాయతీ నిధులనుండి మారమ్మతులు చేపట్టామని సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేసారు అధికారులు దీనిపై పూర్తి విచారణ జరిపి నీరు ప్రజలకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఎంపీడీవో ల చ్చాలు, మిషన్ భగీరథ డీ ఈ పావని, రాము, ఏఈ దివ్య, సూపరింటెండెంట్ వినోద్ కుమార్, ఎంపీఓ వహీద్, వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## హుజురాబాద్, జమ్మికుంటలలో ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన కరీంనగర్ సిపి గౌష్ ఆలం



కరీంనగర్, హుజురాబాద్/జమ్మికుంట/ జనవరి 28/అక్షరం న్యూస్:
హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం రోజున క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు.ముఖ్య పర్యవేక్షణ అంశాలు:నామినేషన్ కేంద్రాలు: హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.స్ట్రాంగ్ రూమ్‌లు ఌ కౌంటింగ్ కేంద్రాలు: హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి గారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.భద్రతా సూచనలు: ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు.ఈ పర్యటనలో సిపితో పాటు హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి లో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి28: గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన సంఘటన మండలంలోని గోవర్ధనగిరి గ్రామ పరిధిలోని వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న నీటి కుంటలో బుధవారం చోటు చేసకుంది. పోలీసులు కథనం ప్రకారం.. సుమారు 55 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కుళ్లిపోయి ఉన్నట్లు, మృతుడు సుమారు రెండు నుండి మూడు నెలల క్రితమే మృతి చెంది ఉం డవచ్చునని పోలీసులు తెలిపారు. గోవర్ధనగిరి కారోబార్ నుండి పిటిషన్ స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## 40 సంవత్సరాలుగా రామగుండంను ఎవరు పట్టించుకోలేదు





### మరో మాన్ సిస్టర్ కావాల్సిన ఈ ప్రాంతం బొందల గడ్డ గా మార్చారు...

### ఎమ్మెల్యే మక్కాన్సింగ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ అనేక పరిశ్రమలకు నిలయమైన రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని గత 40 సంవత్సరాలుగా రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు సరైన రీతిలో ఒక ప్రణాళిక లేకుండా... అభివృద్ధికి ఆమడ దూరంలో పెట్టారని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ అన్నారు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ సమీపంలోని మంచిర్యాల కరీంనగర్ ఎంతగానో ఎదిగాయని అని చెప్పారు. అక్కడ ఏ పరిశ్రమలు ఉన్నాయని అవి అభివృద్ధి లోకి వచ్చాయని, రామగుండంలో అనేక పరిశ్రమలు ఉన్నాయి ఈ ప్రాంతం ఎందుకు వెనకబడి ఉందని ఆయన ప్రశ్నించారు. నాయకులకు చిత్తశుద్ధి లేదని ఒక ప్రణాళిక లేదని ఇప్పుడు తాను ఒక పద్ధతిగా ప్రణాళిక ప్రకారం పని చేస్తుంటే విమర్శిస్తున్నారని అన్నారు. తాను ఇప్పటివరకు ఎవరి పేదవారి గుడిసెలు కూల్చలేదని అక్రమంగా ఉన్నవాటిని తొలగించాలని అన్నారు. ఈ ప్రాంతంలో మనుషులు వెళ్లిపోతున్నారని ఇక్కడ ఏముందని అభివృద్ధి చేస్తున్నారని ఇప్పుడు కొందరు ప్రశ్నలు లేవనెత్తుతున్నారని మక్కాన్సింగ్ చెప్పారు. ఇక్కడ గోదావరి నీళ్లు మంచి వాతావరణం ఉందని రిటైర్ అయిన ప్రతి ఒక్కరు ఇక్కడే ఉంటారని ఉండాలని కోరారు. ఈ ప్రాంతం కలుషితంతో నిండిపోయిందని అయితే సాంకేతికతతో సూపర్ క్రిటికల్ యూనిట్లు రావడం వల్ల కాలుష్యం తగ్గిందని అన్నారు. మూతపడిన ఓ సి ఫోర్ లో పంపుడు స్టోరేజ్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక్కడ గత ప్రభుత్వం ఎన్టిపిసి స్వయంగా నిర్మించాల్సిన మూడు యూనిట్లకు అనుమతి ఇవ్వలేదని దానితో ఈ ప్రాంతంలో ఉపాధి కోల్పోయారని చెప్పారు. ఎంతో ఖర్చుతో కూడుకున్నప్పటికీ యాదాద్రి థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేశారని అది ఇప్పటివరకు పూర్తి కాలేదు అన్నారు దీంతో వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఇక్కడి పరిశ్రమలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఇచ్చే నిధులను సిద్దిపేట గజ్వేల్ సిరిసిల్ల మెట్పల్లికి తరలిపోయాయని చెప్పారు. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రజాప్రతినిధులు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి ఇప్పుడిప్పుడే ప్రారంభమైందని మరో రెండేళ్లకు ఇక్కడ ఫలితాలు అందరికీ కనిపిస్తాయని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధికి వెనక్కి తగ్గేది లేదని అన్నారు ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ కార్యదర్శి శ్యాం కుమార్ అధ్యక్షత వహించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి మాధవరావు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేస్తున్న ప్రెస్ క్లబ్ కు కావలసిన అన్ని సదుపాయాలు కల్పిస్తానని అన్నారు. రాష్ట్రంలోనే గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఒక ప్రత్యేక స్థానాన్ని చూపించుకోవాలని ఎమ్మెల్యే చెప్పారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్/జమ్మికుంట/జమ్మికుంట/అక్షరం న్యూస్ :
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీసు కమిషనర్ మహమ్మద్ గౌస్ ఆలంలు పరిశీలించినట్లు మంగళవారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ అభ్యర్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సౌకర్యాలు, తగు చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ప్రతి మూడు వార్డులకు ఒక కౌంటర్, 30 వార్డులకు గాను 10 కౌంటర్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు నో డ్యూ తీసుకున్న తర్వాత దానికి తగిన పత్రాలు జతపరచి నామినేషన్ వేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నేడు నామినేషన్ ముగిసే సమయానికి మొత్తం 11నామినేషన్ లు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రఫీ లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అరూరి రమేష్ కు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి( అక్షరం న్యూస్), జనవరి 28:
బీజేపీకి రాజీనామా చేసి తిరిగి బీఆర్ఎస్లో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కు మండలంలోని గోవర్ధనగిరి వద్ద జాతీయ రహదారిపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారాల రమేష్ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కు శాలువ కప్పి సన్మానించి మాట్లాడుతూ అరూరి రాకతో బీఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మరింత బలోపేతంగా మారిందని అన్నారు. స్వాగతం పలికిన వారిలో ఖాంజీపేట సర్పంచ్ గైని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శాగ నాగరాజు, నాయకులు ఎండి. రంజాన్, రేసు కుమార్, శివరాత్రి రాజు, రాజిరెడ్డి, యాకయ్య, పిట్టల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ బిజెపిలో చేరిక.



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 28/అక్షరం న్యూస్:
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్మికుంట పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో పార్టీకి పూర్తిస్థాయిలో ఆదరణ లభిస్తుందని ప్రజల అందరి చూపు బిజెపి వైపే ఉందని అన్నారు.

## సీఎం కప్ జమ్మికుంట మండల స్థాయి క్రీడపోటీలు వాయిదా

**జమ్మికుంట ఎంపీడీవో పద్మావతి**



**కరీంనగర్/జమ్మికుంట/జనవరి 28/అక్షరం న్యూస్:**

ఈ నెల 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగవలసిన మున్సిపల్, మండల స్థాయి సిఎం -కప్ క్రీడా పోటీలను అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు ఎంపీడీఓ పద్మావతి తెలిపారు.తిరిగి ఫిబ్రవరి 2/02/2026 – 03/02/2026 తేదీలలో జరిగే మండల స్థాయి కి వివిధ క్లస్టర్లో అనగా కోరపల్లి,మడిపల్లి,బిజిగిరిషరీఫ్, మాచనపల్లి,తనుగుల, వావిలాల క్లస్టర్లలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు హాజరుకావాలని తెలిపారు . అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు అందరూ కూడా ఈ క్రీడాపోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి స్కూల్ మైదానంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లేయర్ జిరాక్స్ కాపీ , ఆధార్ కార్డు జిరాక్స్ కాపీల తో హాజరు కావాల్సిందిగా మండల విద్యాధికారి హేమలత తెలిపారు.

## విద్యార్థుల మధ్య జాయ్ జన్మదిన వేడుకలు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 /వైరా (అక్షరం న్యూస్)
గ్రామీణ వైద్యులు విసనపల్లి కృష్ణ, గ్రేస్ దీన దంపతుల కూతురు జాయ్ జన్మదిన వేడుకలను విజ్ఞాన్ స్కూల్ విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రుంజ దిలీప్, దీపక్ ఆధ్వర్యంలో జాయ్ కేక్ కటింగ్ చేసి స్వీట్స్ పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్ మాట్లాడుతూ పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం అభినందనీయం అని జాయ్ భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఆశీర్వాదదించారు...

## పెళ్లి చూపుల నుంచి నేటి వరకు..

తెలుగు సినీ పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నవారిలో తరుణ్ భాస్కర్ ఒకరు. తన ప్రత్యేక కథా శైలి, వినూత్న ప్రయత్నాలతో ఆయనను 'స్టోరీ మేకర్'గా గుర్తిస్తారు. తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందిన 'ఓం శాంతి శాంతి శాంతిః' జనవరి 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మీడియాతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. తరుణ్ తన కెరీర్ మొదటి సినిమాగా వచ్చిన 'పెళ్లి చూపులు' విజయాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఆ విజయం నా కోసం ఎక్కువ ఒత్తిడిని తెచ్చింది' అని చెప్పారు. ఆ సమయంలో ఆయనకు ఎదురైన భయాలు, ఆందోళనలు, విజయంతో పాటు వచ్చిన బాధ్యతలన్నీ మామూలు అనుభవం కాదని అన్నారు.

# యాసంగి సీజన్ లో రైతు భరోసా నిధులు వెతెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

**చెల్పూరి రాముంటనే విడుదల చేయాలి.**



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 28/అక్షరం న్యూస్: యాసంగి సీజన్ లో రైతులకు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. బుధవారం రోజున జమ్మికుంటలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా 15 వేల రూపాయలు తక్షణమే నిధులు విడుదల చేయాలని అన్నారు. పొలాల్లో రైతు చెమట చిందుతోంది కానీ ప్రభుత్వ ఖజానా తలుపులు మాత్రం రైతన్నకు ఇంకా తెరుచుకోలేదు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతు భరోసా పేరుతో ప్రకటించిన పెట్టుబడి సాయం ఈ సీజన్ లోనూ రైతులకు రైతు భరోసా అందకపోవడం వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. పంట కాలం మొదలయ్యే సమయంలో. పెట్టుబడి సాయం అందిస్తేనే ఆ పథకానికి అర్థం ఉంటుంది. కానీ సంక్రాంతి పండుగ దాటినా పెట్టుబడి సాయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయలేకపోయింది. రేపో మాపో విడుదల అంటూ మాటలకే పరిమితమైన పాలకుల ధోరణి రైతులను అయోమయంలోకి నెట్టుతుంది అన్నారు. రైతులు బ్యాంకులు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో రైతు బంధు పథకం సీజన్ కు ముందే రైతుల ఖాతాల్లో జమ అయ్యేది. మధ్యవర్తులు లేకుండా, రాజకీయ ప్రచారం లేకుండానే పెట్టుబడి సాయం నేరుగా రైతన్న చేతికి చేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు డిక్లరేషన్లో ఇచ్చిన హామీల అమలుపై అనుమానాలు మొదలయ్యాయి. ఎకరానికి ఏటా రూ.15 వేల పెట్టుబడి సాయం హామీ మాటల్లోనే మిగిలి,అమల్లో రూ.12 వేలకే పరిమితమైంది. అదీ సకాలంలో అందకపోవడం వల్ల రైతు భరోసా పథకం పేరుకే పరిమితమవుతోందన్న విమర్శలు బలపడుతున్నాయి. యాసంగి సీజన్లో వరి చివరి దశకు నాట్లు చేరుకున్నాయి.. ఈ కీలక సమయంలో పెట్టుబడి సాయం అందితే రైతుకు ఊరట కలిగేది. కానీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం వల్ల రైతులఆశలు ఆవిరయ్యాయి. వ్యవసాయం మీద ఆధారపడి జీవించే అన్నదాతను ఇలా అనిశ్చితిలో ఉంచడం సమంజసం కాదు అని. రైతు భరోసా నిధులు విడుదల చేస్తారన్న ప్రచారం జరిగినా, అది కేవలం రాజకీయ లెక్కలకే పరిమితమైందన్న భావన రైతుల్లో పెరుగుతోంది. ఎన్నికల ముందు హామీలు, తర్వాత నిర్లక్ష్యం అన్న దృశ్యం రైతన్నునుమరింత ఆగ్రహానికి గురిచేస్తోంది. రైతు భరోసా పథకం రైతుకు మేలు చేయాలంటే మాటలకన్నా చర్యలు అవసరం. సీజన్ మధ్యలో కాదు, సాగు ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతు భరోసాను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.

# నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,
- చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- 21వ డివిజన్ లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు





# తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ టిఈఏ 2026 ను టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరం న్యూస్)

తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టిఈఏ) 2026 న్యూ టేబుల్ క్యాలెండరు ఆవిష్కరణ ఖమ్మం ఎస్ ఈ అతీఅస్త్రఫ్అశీఅ కార్యాలయంలో మంగళంపూడి వెంకటేశ్వర్లు ఎస్ ఈ చేతుల మీదుగా అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ ఉద్యోగులను జిల్లా సంఘం నాయకులను అభినందిచారు ఉద్యోగుల సమస్యల పట్ల ఈ సంఘం ఎన్నో పోరాటాలు చేసిందని అందుకే టిఈఏ అంటే అభిమానం అని అందరిని అభినందిచారు. శుభాకాంక్షలు తెలియచేసారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు ఎస్ ఈ ధన్యవాదములు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి. శిల్పా డివై ఈఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకుపెండింగ్ డీఏలు, పీఆర్సీలను తక్షణమే విడుదల చేయాలి అని ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రగతిలో



ఉద్యోగులు భాగస్వాములవుతూ తమ విధులను అత్యంత అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఇదే తరుణంలో ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు.డీఏలు ൶ పీఆర్సీ: పెండింగ్లో ఉన్న డీఏ లను, పీఆర్సీ బకాయిలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.వైద్య ఖర్చులు ൶ సంక్షేమం: మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఈఎల్‌లు వంటి సంక్షేమ ప్రయోజనాలను ఎటువంటి అడ్డంకులు లేకుండా క్రమం తప్పకుండా మంజూరు చేయాలి.ఐక్య పోరాటం: ఉద్యోగుల చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా, ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు: శ్రీ రామ్ నవీన్ కుమార్ ట్రెజరర్.సిహెచ్ వెంకట్ రమణ జిల్లా మహిళా అధ్యక్షురాలు. అసోసియేట్ ప్రసిడెంట్ శ్రీమతి సరస్వతి డివై. ఈఈ కల్చరల్ సెక్రటరీ. హిందూమతి.సైదులు. కార్యవర్గ సభ్యులు మరియు పీఏ ് శీ ఎస్ ఈ బషీర్ రమేష్ డివైఈఈ స్కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయి

**తల్లాడ ఎంపీడీవో ఏ శ్రీధర్ రాజు**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 /తల్లాడ (అక్షరం న్యూస్ )

తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ లోని డాన్ బాస్కో స్కూల్ ఆవరణలో తల్లాడ మండల స్థాయి సియం కప్ క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎంపీడీవో ఏ శ్రీధర్ రాజు పాల్గొని మాట్లాడుతూ క్రీడలు మానసిక, వ్యక్తత్వ వికాసానికి దోహదం చేస్తాయి అని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. తాహశీల్దార్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఎస్సై వెంకటేష్, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, ఎంఈఓ ఏనుగు సురేష్ బాబు డాన్ బాస్కో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి, అంబేద్కర్ నగర్ సర్పంచ్ మస్కట్ల ఇందిరా బాబు, వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులుతదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2026 న్యూ క్యాలెండర్ ఆవిష్కరణ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28( అక్షరం న్యూస్)

తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ 2026 న్యూ టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ ఖమ్మం ఎస్ ఈ ఆర్ బి సర్కిల్ కార్యాలయం లో ఎం.యాకోబ్ ఎస్ ఈ, చేతుల మీదుగా అత్యంత ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

ఎస్ ఈ ఉద్యోగులను జిల్లా సంఘం నాయకులను అభినందిచారు. ఉద్యోగుల సమస్యల పట్ల ఈ సంఘం ఎన్నో పోరాటాలు చేసిందని అందుకే టిఈఏ అంటే అభిమానం అని అందరిని అభినందిచారు. శుభాకాంక్షలు తెలియచేసారు.ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు ఎస్ ఈ ధన్యవాదములు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి. శిల్పా డివై ఈఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ డీఏలు, పీఆర్సీలను తక్షణమే విడుదల చేయాలి అని

ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రగతిలో ఉద్యోగులు భాగస్వాములవుతూ తమ విధులను అత్యంత అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఇదే తరుణంలో ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు.

డీఏలు ൶ పీఆర్సీ: పెండింగ్లో ఉన్న డీఏ లను, పీఆర్సీ బకాయిలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.వైద్య ఖర్చులు ൶ సంక్షేమంలి: మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఈఎల్‌లు వంటి సంక్షేమ ప్రయోజనాలను ఎటువంటి అడ్డంకులు లేకుండా క్రమం తప్పకుండా మంజూరు చేయాలి.ఐక్య పోరాటం: ఉద్యోగుల చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా, ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డివై ఈఈ నిమ్మల సూరిబాబు ఆర్ ൶బి ఓసి ఎస్ యు బి డివిజన్ ఖమ్మం సంఘానికి అండగా ఉంటామన్నారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: శ్రీ రామ్ నవీన్ కుమార్ ట్రెజరర్. సిహెచ్ వెంకట్ రమణ జిల్లా మహిళా అధ్యక్షురాలు. అసోసియేట్ ప్రసిడెంట్ శ్రీమతి సరస్వతి డివై ఈఈ కల్చరల్ సెక్రటరీ. హిందూమతి. భానుకిరణ్ ఏఈఈ. రామిశెట్టి శ్రీనివాస్ ఏఈఈ. ఏ. సంతోష్.ఎన్.వెంకన్న . ప్. విజయ్ సైదులు. కార్యవర్గ సభ్యులు మరియు పీహ్ శీ ఎస్ ఈ బషీర్ రమేష్ డివై ఈఈ . కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

- పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్,
- జిల్లా ఉపాధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు
- జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేత..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరం న్యూస్)

జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు కట్టా శేఖర్ కోరారు. బుధవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ ని కలిసి పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ అందించి ఉపాధ్యాయుల సమస్యలను నివేదించారు. వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సమస్యల పరిష్కారం పట్ల జిల్లా విద్యాధికారి సానుకూలంగా స్పందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, గుడిపూడి శ్రీనివాసరావు, ఖమ్మం నగర అధ్యక్షులు పుసులూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శాంత రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు బి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

- ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి..
- ఎన్.సి.డి. సర్వే నిర్వహణపై వైద్య అధికారులు దృష్టి సారించాలి..
- వైద్య,, ఆరోగ్యశాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరం న్యూస్)

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వివిధ విభాగాల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పి.హెచ్.సి. లలో పని చేసే ప్రతి సిబ్బంది అటెండెన్స్ ను పర్యవేక్షించాలని, అనుమతిలేని సెలవులు, గైర్హాజరుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ వంద శాతం జరగాలన్నారు. 4 సార్లు పరీక్షలు జరిగివుండాలని తెలిపారు. ప్రతి వైద్యాధికారి తన పరిధిలోని ఆశా కార్యకర్తలతో రెగ్యులర్ గా సమావేశాలు పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రతి కేసును పరిశీలించి, అవసరంలేని ఆపరేషన్లు నిరోధించాలన్నారు. గర్భిణీ లకు చికిత్స అందించడంలో నిర్లక్ష్యం వహించిన ప్రైవేట్ ఆసుపత్రులపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా తమ పరిధిలో ఇంటింటి సర్వే చేస్తూ గర్భిణి మహిళల వంద శాతం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల దగ్గర ఉన్న వసతులు ప్రైవేటు ఆసుపత్రులలో లేవని దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వీలైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని, సి సెక్షన్ డెలివరీలను నివారించాలని అన్నారు. ప్రతి సెక్షన్ ఆపరేషన్ పై ఆడిట్ రిపోర్ట్ ఉండాలని అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో వంద శాతం పిల్లలకు టీకాలు వేయించాలని, వైద్య అధికారులు టీకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఆశా కార్యకర్త ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎల్ఎంపి రిజిస్టర్స్ రాయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి పి.హెచ్.సి. పరిధిలో ఎన్.సి.డి. సర్వే పూర్తి చేసి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, వైద్య అధికారులు తమ పరిధిలో ఆశా కార్యకర్తలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. ఎన్.సి.డి. సర్వె నిర్వహణలో ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం, ఎం.ఎల్.హెచ్.పి. పాత్ర ఎంత ఉండాలో నిర్దేశించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళకి వైద్యాధికారికి లక్ష్యాలు ఇచ్చి, వాటిని ఆన్లైన్ చేసి, మానిటరింగ్ చేయాలన్నారు. టీబీ నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేరకు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షల ఫలితాలు త్వరగా అందించేలా చూడాలని అన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎంత మంది ఓపి, ఎన్ని సాంపుల్ సేకరించింది, ఎన్ని రిపోర్టులు 24 గంటల్లో అందించింది, ఎన్ని తిరస్కరించింది వివరాల నివేదిక ప్రతినెలా సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు జరిగినప్పుడు ప్రజలకు మనపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి.కి లక్ష్యాలు కేటాయించి వైద్య పరీక్షల శాంపిల్స్ సేకరించాలని అన్నారు.

ఆర్బిఎస్ కె టీమ్ వంద శాతం పిల్లల్ని స్క్రీనింగ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లాలని, ప్రభుత్వ వసతి గృహాలు రెగ్యులర్ గా సందర్శించి, అవసరమైన పిల్లలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. సికిల్ సెల్ లక్ష్యం పూర్తి చేయాలని, గుర్తించిన వారికి తగు చికిత్స అందించాలని తెలిపారు. ఎయిడ్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మధిరలో క్రొత్త బ్లడ్ బ్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల అవసరం గుర్తించిన వారికి ఆపరేషన్లు చేపట్టాలని అన్నారు. దత్తత నియమాల ప్రకారం పొందేలా చూడాలన్నారు. మూడవ అమ్మాయి పుట్టినచోట వారిని ట్రాక్ చేయాలన్నారు. వేసవికాలంలో హీట్ వేవ్ దృష్ట్యా ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స మందులు అన్ని ఆరోగ్య కేంద్రాల్లో తగినంత అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. చందు నాయక్, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. వేణు మనోహర్, పీవో లు డా. సుబ్బారావు, డా. బిందుశ్రీ, డా. ప్రవీణ, ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.






## మంచిర్యాల మున్సిపల్ పోరు షురూ తొలిరోజే 35 నామినేషన్లు

- జిల్లాలో మొదలైన నామినేషన్ల పర్వం.. ముందంజలో బిఆర్ఎస్
- కార్పొరేషన్‌లో అత్యధికం: లక్షెట్టిపేటలో శూన్యం



?మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 28 /అక్షరం న్యూస్ –

మంచిర్యాల జిల్లాలో రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల సందడి అధికారికంగా మొదలైంది. నామినేషన్ల స్వీకరణకు తొలిరోజైన బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటీలు మరియు కార్పొరేషన్ పరిధిలో మొత్తం 35 నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ మరియు అదనపు ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మొత్తం 149 వార్డులకు గాను మొదటిరోజు అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి నిరాడంబరంగా నామినేషన్ పత్రాలను సమర్పించారు.మున్సిపాలిటీలు మరియు పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు:

?మంచిర్యాల జిల్లాలోని 149 వార్డులకు సంబంధించి మొదటిరోజు మొత్తం 35 నామినేషన్లు దాఖలయ్యాయి. మున్సిపాలిటీల వారీగా చూస్తే, మంచిర్యాల కార్పొరేషన్ నుండి అత్యధికంగా 20 నామినేషన్లు రాగా, బెల్లంపల్లి నుండి 10, చెన్నూర్ నుండి 03, మరియు క్యాతనపల్లి నుండి 02 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో తొలిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.?పార్టీల పరంగా పరిశీలిస్తే, మొదటిరోజు బిఆర్ఎస్ (దీ=ూ) పార్టీ నుండి అత్యధికంగా 16 నామినేషన్లు దాఖలు కాగా, కాంగ్రెస్ (×చీజ) నుండి 10, బిజెపి (దీబ్రీ) నుండి 03, మరియు సిపిఎం (జూ×-వీ) నుండి ఒక నామినేషన్ దాఖలైంది. వీటితో పాటు ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ నామినేషన్లను సమర్పించారు. మొత్తంగా 35 మంది అభ్యర్థులు 35 నామినేషన్ సెట్లను దాఖలు చేయగా, రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## నిత్యజీవితములోని బోధనలో సమాచార భావ ప్రసార సాంకేతికతను జోడించండి

**జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్యజైని**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరం న్యూస్)

పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు

ఐసిటి అంశాల పైన రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ,

సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైనాయి ..ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, ముఖ్యఅతిథిగా హాజరైశిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ..కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్ మరియు కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు, గూగుల్ డాక్యుమెంట్లు, గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి, వాటిని ఎలా వినియోగించుకోవాలి, వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన ఇంటర్ ఆక్టివ్ గా వివరిస్తూ మరియు వచ్చిన ఉపాధ్యాయులతో అన్ని శిక్షణ అంశాలను సాధన చేయించడం జరుగుతుంది అని ఈ శిక్షణ చాలా ఉపయోగకరం- సరస్వతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి, ఖమ్మం,కరోనా సమయంలో మరియు కరోనా అనంతరం జరిగిన మార్పుల నేపథ్యంలో విద్యాబోధనలో సాంకేతిక వినియోగం చాలా పెరిగింది. నిరంతరం పై అధికారుల నుండి గూగుల్ ఫార్మ్

షీట్లు, డాక్యుమెంట్లను పంపిస్తే వాటిని నింపడం వరకే చేస్తున్నాము కానీ వాటిని ఎలా తయారు చేసుకోవాలి? ఎలా వినియోగించుకోవాలి వాటి వలన మా విద్యార్థులకు ఏమి ఉపయోగం జరుగుతుందో ఈ శిక్షణ కార్యక్రమంలో స్పష్టంగా తెలుసుకున్నాం దీనివల్ల మా విద్యార్థులకు మేలు జరుగుతుంది.మొత్తం ఖమ్మం జిల్లాలోని 28 పీఎంశ్రీ పాఠశాలల్లోని 508 ఉపాధ్యాయులకు రెండు విడుతలగా సాంకేతిక వినియోగము, ఐసిటి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపికైన ఉన్నత పాఠశాలలో సాంకేతిక వినియోగం విస్తృతంగా పెరిగింది .దీని నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక లాప్టాప్ ను మరియు ఉపాధ్యాయులకు ట్యాబ్ లను అందజేశారు. ఈ ట్యాబ్లను ఉపయోగిస్తూ, సాంకేతిక అంశాల పైన విద్యార్థులకు నాణ్యమైన బోధన ఏ విధంగా అందించవచ్చు అనేది ఈ శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని కోర్సు కోఆర్డినేటర్ గా ఉన్న జిల్లా ఏఎం ఓ పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## చికిత్స పొందుతూ యవకుడి మృతి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)జనవరి 28: మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన పెద్దపల్లి రాకేష్ (25) సికింద్రాబాద్ లో ని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. రఘునాథపల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ సమీపంలో రాకేష్ మం గళవారం రాత్రి వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి దాటుతున్న క్రమంలో హైదరాబాద్ నుండి హన్మకొండకు వెళ్లే గుర్తు తెలియని కారు ఢీ-కొంది. ఘటనలో తీవ్రంగా గాయపడిన రాకేష్ ను సికిందరాబాద్ గాంధీ ఆప్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## ఉత్తమ సేవలందించిన ఆరోగ్య శాఖ సిబ్బందికి అభినందనలు



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 28 అక్షరం న్యూస్;

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు నిర్వహించిన సూపర్‌వైజర్ల సమావేశంలో ఉత్తమ సేవలు అందించిన సూపర్‌వైజర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా అభినందన పత్రాలు అందించి సత్కరించారు.ఈ సందర్భంగా విశేషమైన, విశిష్ట ఆరోగ్య సేవలు అందించిన ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ఘనంగా సన్మానించారు. కీటక జనిత వ్యాధుల నివారణ విభాగంలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమా మహేశ్వర్, యు.పీ.హెచ్.సి రామగుండంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సమ్మయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమాన్‌పూర్‌లో ఏఎన్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న శోభారాణిలను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి అభినందన పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన సిబ్బందిని ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ వి. వాణిశ్రీ, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్లతో పాటు వివిధ ఆరోగ్య శాఖ ప్రతినిధులు భరత్, టి. రాజేశం, వీరగోని శ్రీనివాస్, కె. రమేశ్ మరియు కార్యాలయ సిబ్బంది, ఇతర ఉద్యోగులు అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో సిబ్బంది అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సేవాభావంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## వైరా 15వ వార్డు సిపిఐ అభ్యర్థిగా నల్లమోతు శైలజ



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 /వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ ఎన్నికలలో 15వ వార్డు సిపిఐ అభ్యర్థి గా నల్లమోతు శైలజ ని ఆ శాఖ ఏకగ్రీవంగా తీర్మానించనైనది.. బుధవారం దిద్దిపూడి గ్రామ శాఖ మాజీ సర్పంచ్ కొత్త వెంకటయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగంహేమంతరావు జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ యార్రబాబు వైరా మండల పార్టీ కార్యదర్శి యామాల గోపాలరావు పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు మాచర్ల నాగభూషణం అమర్లపూడి మరియమ్మ సైదులు కొత్త మధు కొచ్చర్ల రాజు అమర్లపూడి అనిల్ ఆమర్లపూడి రూబేను గుజ్జులపూడి బాలసుబ్ర ఏసోబు తంబళ్ల పుల్లయ్య మోటపోతులు మోటపోతుల సత్యం మెరుగు వెంకటేష్ కొత్తపల్లి నాగేశ్వరరావు కొత్తపల్లి అచ్చయ్య నల్లమోతు నరేష్ సెరుకుమల్లి భాస్కరరావు సేరుకుమల్లి రంగయ్య చెరుకుమల్లి సైదయ్య ఎర్రబాబు కొత్త అప్పారావు బట్ట నాగరాజు తెల్లబోయిన తిరుపతిరావు తెల్లబోయిన వెంకటేశ్వర్లు పెరుగు గురవయ్య నాగటి వీరయ్య కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధేయతకు పట్టం సేవకు గుర్తింపు

- మంత్రి పొంగులేటి అండతో
- ప్రజాక్షేత్రంలోకి మహేష్ మాతృమూర్తి..
- 2వ వార్డు అభ్యర్థిగా స్వరూపను ఖరారు చేస్తూ ప్రకటన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 28 (అక్షరం న్యూస్) ఏదులాపురం మున్సిపాలిటీ : మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో ఏదులాపురంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నిబద్ధత కలిగిన కార్యకర్తలకు నాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. ఆయనకు అత్యంత విధేయుడిగా, సేవా కార్యక్రమాల్లో ముందుండే యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్ విధేయతకు పట్టం కడుతూ.. 2వ వార్డు నుంచి ఆయన మాతృమూర్తి ఏనుగు స్వరూపను అభ్యర్థిగా రంగంలోకి దింపారు.ఆపదలో అండ.. సేవలో ముందుమహేష్ రాజకీయ ప్రస్థానం నిస్వార్థ సేవతో ముడిపడి ఉంది. కరోనా విపత్కర పరిస్థితుల్లో అన్నార్తుల ఆకలి తీర్చడం నుంచి, మున్నేరు వరద ఉధృతిలో ప్రాణాలకు తెగించి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వరకు ఆయన చూపిన చొరవ అద్వితీయం. తన రక్తాన్నే సిరాగా మార్చి తన ఆరాధ్య నాయకుడి చిత్రపటాన్ని గీసిన మహేష్ నిబద్ధత, కార్యకర్తల్లో ప్రత్యేక స్ఫూర్తిని నింపింది.ప్రజా సేవయే పరమావధిగా...వార్డు రిజర్వేషన్ సమీకరణాల నేపథ్యంలో తన మాతృమూర్తిని అభ్యర్థిగా నిలిపిన మహేష్, "ప్రజా సేవయే పరమావధి"గా ముందుకు సాగుతున్నారు. మంత్రి పొంగులేటి మార్గనిర్దేశంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేరవేస్తూ ప్రచారంలో దూసుకెళుతున్నారు. స్థానిక ప్రజల మద్దతు చూస్తుంటే మహేష్ మాతృమూర్తి ఏనుగు స్వరూప విజయం ఖాయమని స్పష్టమవుతోంది.

# నామినేషన్ల ప్రక్రియలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ కుమార్ దీపక్





### బెల్లంపల్లి, క్యాతనపల్లి, చెన్నూర్ కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మంచిర్యాల జిల్లా /మంచిర్యాల /జనవరి 28 /అక్షరం న్యూస్ –

మంచిర్యాల జిల్లాలో రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అత్యంత అప్రమత్తంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లాలోని బెల్లంపల్లి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీలతో పాటు మంచిర్యాల కార్పొరేషన్ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

?క్షేత్రస్థాయి పర్యటన – కీలక ఆదేశాలు:?కలెక్టర్ తన పర్యటనలో భాగంగా ఆయా కేంద్రాల్లో రిజిస్టర్ల నిర్వహణ మరియు టేబుళ్ల ఏర్పాటును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణకు ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే సమయం ఉంటుందని, ఆ గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండాలని సూచించారు. అభ్యర్థుల సౌకర్యార్థం దరఖాస్తులు నింపడంలో మరియు జతపరచవలసిన పత్రాల విషయంలో తలెత్తే సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని నిబంధనల ప్రకారం నామినేషన్లు సమర్పించాలని ఆయన కోరారు.?ఎన్నికల తదుపరి కార్యాచరణ:?మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జనవరి 30న నామినేషన్ల స్వీకరణ ముగిసిన తర్వాత జరిగే తదుపరి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు:

జనవరి 31: నామినేషన్ల పరిశీలన చేపట్టి అర్హత గల అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.

ఫిబ్రవరి 1 ఽ 2: నామినేషన్లపై అభ్యంతరాల స్వీకరణ మరియు వాటి పరిష్కారం ఉంటుంది.

ఫిబ్రవరి 3: నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను వెల్లడిస్తారు.

ఫిబ్రవరి 11: ప్రధాన ఘట్టమైన పోలింగ్‌ను నిర్వహిస్తారు.

ఫిబ్రవరి 12: ఏవైనా కారణాల వల్ల అవసరమైతే రీ–పోలింగ్ చేపడతారు.

?ఫిబ్రవరి 13: ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేసి, గెలుపొందిన అభ్యర్థులను ప్రకటిస్తారు.

ఈ మొత్తం ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ కుమార్ దీపక్ హామీ ఇచ్చారు.

## సెట్‌లో మమ్ముట్టికి సన్మానం




మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 40 ఏండ్లుగా సినిమా రంగంలో అతడు అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డును కేంద్రప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ శుభసందర్భంగా ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పాదయాత్ర' సినిమా షూటింగ్ సెట్స్‌లో చిత్ర బృందం మమ్ముట్టిని ఘనంగా సన్మానించింది. భారత ప్రభుత్వం 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోనే మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ప్రకటించడంతో సెట్స్‌లో పండుగ వాతావరణం నెలకొంది. లెజెండరీ దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెట్స్‌లో యూనిట్ సభ్యులందరూ కలిసి మమ్ముట్టిని సత్కరించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మమ్ముట్టి మరియు అదూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం, అదే సమయంలో ఈ గౌరవం దక్కడం విశేషం. గతంలో 1998లో పద్మశ్రీ, 2022లో కేరళ ప్రభ పురస్కారాలు అందుకున్న మమ్ముట్టి ఇప్పుడు పద్మభూషణ్ గ్రహీతగా నిలిచారు.

## అక్కకు తమ్ముడు రామ్‌చరణ్ గిఫ్ట్



మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా రీజినల్ ఇండస్ట్రీలో హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టించింది. చాలా కాలం తర్వాత చిరంజీవిని ఫుల్ ఫామ్‌లో చూసిన అభిమానులు ఈ సినిమాను పండగలా సెలబ్రేట్ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మించగా, ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని అంత అద్భుతంగా నిర్మించినందుకు రామ్ చరణ్.. తన సోదరి సుస్మితకి క్యూట్ గిఫ్ట్ ఇచ్చారు.సుస్మిత కొణిదెల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నాన్నకి చాలా మంచి గిఫ్ట్ ఇచ్చావు.సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.ఇప్పుడు నీకు దిష్టి తగులుతుంది కాబట్టి ఇది వేసుకో అని రామ్ చరణ్ తన అక్కకి ఈవిల్ ఐ బ్రేస్‌లెట్‌ని గిఫ్ట్‌గా ఇచ్చాడని రామ్ చరణ్ సోదరి సుస్మిత తెలియజేశారు.

## మీరు తప్పుకుంటే మేము రెడీ..

**పాకిస్థాన్‌కు ఐర్లాండ్ అల్టిమేటం**

పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతమ జట్టు ప్రపంచకప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంపై ఐర్లాండ్ క్రికెట్ బోర్డు వేసిన కౌంటర్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. వచ్చే టీ20 ప్రపంచకప్‌లో తమ జట్టు పాల్గొంటుందా లేదా అనే విషయంలో పాకిస్థాన్ ఇంకా దోబూచులాడుతోంది. భద్రతా కారణాలు లేదా ప్రభుత్వ అనుమతి సాకులు చూపుతూ పీసీబీ కాలయాపన చేస్తుండటంతో, ఐర్లాండ్ క్రికెట్ బోర్డు అత్యంత వ్యంగ్యంగా స్పందించింది. ఒకవేళ పాకిస్థాన్ గనుక ప్రపంచకప్ నుండి తప్పుకుంటే , ఆ స్థానాన్ని భర్తీ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఐర్లాండ్ ప్రకటించింది. అయితే, ఈ ప్రకటనలో వారు జోడించిన లాజిస్టికల్ కష్టాలు ఇప్పుడు అందరినీ నవ్విస్తున్నాయి. ఐర్లాండ్ తన ట్వీట్‌లో ఇలా పేర్కొంది– "పాకిస్థాన్ తమ నిర్ణయాన్ని త్వరగా చెబితే బాగుంటుంది. ఫిబ్రవరి 2న వారు తప్పుకుంటున్నట్లు ప్రకటిస్తే, మేము వెంటనే విమానం ఎక్కడానికి సిద్ధం. కానీ, ఫిబ్రవరి 7 నాటికి కొలంబో చేరుకోవాలంటే విమాన ప్రయాణ షెడ్యూల్స్ మాకు ఒక పెద్ద పీడకలలా మారతాయి. సమయానికి చేరుకోవడం మాకు చాలా ముఖ్యం.". పాకిస్థాన్ నిర్ణయం కోసం ఎదురుచూడటం వల్ల కలిగే అసౌకర్యాన్ని ఐర్లాండ్ చాలా సున్నితంగా, హాస్యంగా ఎత్తిచూపింది. ఈ పోస్ట్‌లో అన్నింటి కంటే హైలైట్ ఏమిటంటే.. "మా ఓపెనింగ్ బ్యాటర్ ఒక ఇన్సోమ్ని యాక్ అంటే నిద్రలేమితో బాధపడే వ్యక్తి !" అని పేర్కొనడం. అంటే, విమాన ప్రయాణాల్లో జాప్యం జరిగితే లేదా షెడ్యూల్స్ తారు మారైతే, నిద్రలేని తమ ఓపెనర్ పరిస్థితి ఏంటని ఐర్లాండ్ చమత్కరించింది. ఈ హిలేరియస్ పోస్ట్ చూసిన నెటిజన్లు.. పాకిస్థాన్‌ను ఇంతకంటే బాగా ఎవరూ అవమానించలేరు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్ వేదికపై ఒక బోర్డు మరో బోర్డును ఇలా ఆటపట్టించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.

# సుహాస్ మరో కామెడీ మూవీ హే భగవాన్



'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, ఇప్పుడు 'హే భగవాన్'తో మరోసారి నవ్వించడానికి సిద్ధమయ్యారు. గోపి అచంట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'రైటర్ పద్మభూషణ్' ఫేమ్ షణ్ముఖ ప్రశాంత్ కథను అందించగా, వివేక్ సాగర్ సంగీతాన్ని సమకూర్చారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్‌తో పాటు ఆద్యంతం వినోదాన్ని పంచే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది. ఒక రహస్యమైన 'ఫ్యామిలీ బిజినెస్' చుట్టూ తిరిగే ఈ కథలో ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే ఆసక్తికర నిబంధనతో సాగే తండ్రీకొడుకుల ప్రయాణం హిలేరియస్‌గా ఉండబోతోందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' తర్వాత సుహాస్ మరియు శివాని నాగరం ఈ చిత్రంతో మరోసారి జంటగా నటిస్తున్నారు. ఎలాగైనా నాన్న బిజినెస్‌ను తాను టేకప్ చేయాలని తాపత్రయ పడే పాత్రలో సుహాస్ నవ్వులు పూయిస్తున్నారు. 'ఎంతో మంది ఇళ్లలో దీపాలు వెలిగించాడండీ..' అనే డైలాగులతో పాటు శివాని నాగరం జోక్స్ ఆకట్టుకుంటున్నాయి. –

# ఓంశాంతి మూవీకి కపుల్స్‌కు ఆఫర్

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' సినిమా శుక్రవారం విడుదల కానుంది. గురువారం ప్రదర్శించనున్న పెయిడ్ ప్రీమియర్స్ టికెట్లపై చిత్ర బృందం.. కపుల్స్‌కు ఆఫర్ ప్రకటించింది. ఒక టికెట్ కొంటే మరొటి ఉచితంగా పొందచ్చని తెలిపింది. ప్రస్తుతానికి.. ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియర్స్ ప్రదర్శించనున్న థియేటర్ల జాబితాను వెల్లడించింది. ఆ వివరాలివీ..

మరోవైపు, తక్కువ ధరకే తమ సినిమాని చూడొచ్చంటూ రెగ్యులర్ షో టికెట్లపై చిత్ర బృందం ఇప్పటికే ఆఫర్ ప్రకటించింది. సింగిల్ స్ర్కీన్స్‌లో రూ.99? జీఎస్టీ; మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 జీఎస్టీ. అహంకారం కగిలిన భర్తకు భార్య ఎలా బుద్ధి చెప్పిందన్న కథాంశంతో దర్శకుడు ఏఆర్ సజీవ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 'పెళ్లిచూపులు', 'ఈ నగరానికి ఏమైంది' తదితర చిత్రాలతో దర్శకుడిగా సత్తా చాటిన తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన తొలి సినిమా ఇది.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609